


19వ వసంతంలోకి
చురకలు
కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల
గురువారం 07 ఆగస్టు 2025


### గాయత్రీ నగర్ లక్ష్మీ నగర్‌లలో

# పోలీసుల కార్డన్ సెర్చ్

**గాయత్రీ నగర్ లక్ష్మీ నగర్ లలో పోలీసుల కార్డన్ సెర్చ్**

**చురకలు ప్రతినిధి కరీంనగర్ ఆగస్టు 6:** కరీంనగర్ వన్ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని గాయత్రి నగర్, లక్ష్మీనగర్ ప్రాంతాల్లో ఈరోజు భారీ కార్డన్ అండ్ సెర్చ్ ఆపరేషన్ నిర్వహించారు. కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం, ఐపీఎస్ ఆదేశాల మేరకు ఈ ఆపరేషన్ చేపట్టినట్లు అడిషనల్ డీసీపీ వెంకటర మణ తెలిపారు. ఈ తనిఖీలలో మొత్తం 87 వాహనాలను తనిఖీ చేయగా, సరైన ధ్రువపత్రాలు లేని 25 వాహనాలను స్వాధీనం చేసుకున్నారు. ఇందులో 24 బైకులు, ఒక కారు ఉన్నాయి. అలాగే, నంబర్ ప్లేట్లు లేని 8 వాహనాలకు, ఒకే నంబర్ ప్లేట్ ఉన్న 25 వాహనాలకు, ఇతర నిబంధనల ఉల్లంఘనల కారణంగా 27 వాహనాలకు జరిమానా విధించారు. ఈ సందర్భంగా పోలీసులు స్థానిక ప్రజలకు, విద్యార్థులకు వివిధ అంశాలపై అవగాహన కల్పించారు. సైబర్ నేరాలపై అవగాహన:సైబర్ నేరా లు జరిగిన వెంటనే 1930కు కాల్ చేయ డం ద్వారా పోగొట్టుకున్న డబ్బును తిరిగి పొందవచ్చని వివరిం చారు.

**మాదకద్రవ్యాలపై హెచ్చరిక:**
మాదకద్రవ్యాల వినియోగం, అమ్మకం చట్టరీత్యా నేరం అని స్పష్టం చేస్తూ, వాటి దుష్పరిణామాలపై ప్రజలకు అవగాహన కల్పించారు.షీ టీమ్ అవగాహన:షీ టీమ్ ఇన్‌స్పెక్టర్ శ్రీమతి శ్రీలత మాట్లాడుతూ, సోషల్ మీడియాలో జరిగే మోసాలపై అమ్మాయిలను హెచ్చరించారు. అపరిచి తులకు ఫోటోలు పంపవద్దని, వేధింపుల కు గురైతే భయపడకుండా ధైర్యంగా షీ టీమ్‌ను ఆశ్రయించాలని, ఫిర్యాదు చేసిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని హామీ ఇచ్చారు.

**ట్రాఫిక్ నియమాలు:**
ప్రమాదాలు జరగకుండా ఉండాలంటే ట్రాఫిక్ నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని పోలీసులు సూచించారు. అసాంఘిక కార్యకలాపాలపై చర్యలు: చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని కమిషనర్ గౌస్ ఆలం హెచ్చరించారు. అటువంటి సమాచారం ఉంటే డయల్ 100కు లేదా స్థానిక పోలీసులకు తెలియజేయాలని కోరారు.టౌన్ ఏసీపీ వెంకటస్వామి, ఇన్స్పెక్టర్లు బిల్లా కోటేశ్వర్, సృజన్ రెడ్డి, సదన్ కుమార్, శ్రీలత, పుల్లయ్య, సహా దాదాపు 150 మంది పోలీసులు, సిబ్బంది, 300 మంది స్థానికులు పాల్గొన్నారు. డ్రగ్స్ రహిత సమాజ నిర్మాణం కోసం కృషి చేస్తామని అందరూ ప్రతిజ్ఞ చేశారు.

# జయశంకర్ ఆశయ సాధనకు కృషి చేయాలి

**జగిత్యాల జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్**



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, ఆగస్టు 6:** తెలంగాణ సిద్ధాంతకర్త ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ ఆశయ సాధనకు కృషి చేయాలని జగిత్యాల జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్ అన్నారు. బుధవారం సమీకృత జిల్లా కార్యాల యాల సముదాయంలో బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రొఫెసర్ జయశంకర్ జయంతి వేడుకలకు ఆయ ముఖ్య అతిథిగా జయశంకర్ చిత్రపటా నికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమానికి సిద్ధాంతకర్తగా పేరు పొందారని, ప్రొఫెసర్ జయశంకర్ 1934, ఆగస్టు 6న జన్మించారని, 2011, జూన్ 21న మరణించారని, ఆయన తెలంగాణ రాష్ట్ర సాధన కోసం తన జీవితాన్ని అంకితం చేశారని పేర్కొన్నారు. తెలంగాణ సిద్ధాంత కర్త ప్రొఫెసర్ కొత్తపల్లి ప్రొఫెసర్ జయశంకర్ జయంతిని ప్రభుత్వం అధికారికంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా తెలంగాణ రాష్ట్రం కోసం ఆయన చేసిన కృషిని స్మరించుకుంటారని, వివిధ కార్యక్రమా లు, సమావేశాలు, సాంస్కృతిక కార్యక్ర మాలు నిర్వహిస్తారని ఈ సందర్భంగా కలెక్టర్ పేర్కొన్నారు. ఆచార్య జయ శంకర్ జీవిత చరిత్ర సంబంధించిన ముఖ్యమైన ఘట్టాలను జిల్లా ఉన్నతాధికా రులు స్మరించారు. తెలంగాణ రాష్ట్ర ఉద్యమ సమయంలో ఆచార్య జయశం కర్ పాత్ర మరువలేనిదని, 1969 తెలం గాణ ఉద్యమంలో చురుగ్గా పాల్గొన్నారని, ఉద్యమానికి మార్గదర్శకంగా నిలిచి సలహాదారులుగా పని చేశారని, తెలంగాణ ఉద్యమానికి వెన్నెముకగా ఆచార్య జయశంకర్ నిలిచారని కలెక్టర్ పేర్కొన్నారు స్వరాష్ట్రం సాధన కోసం తన జీవితాన్నే అంకితం చేసారని, రాష్ట్ర అభివృద్ధి కొరకు మంచి ప్రణాళికలు సైతం రూపొందించారని, ఆయన ఆశయాల సాధన కోసం మనమంతా కలిసి కృషి చేయాలని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల ఆర్డీఓ మధు సుధన్, కలెక్టరేట్ ఏ.ఓ. హకీం, బీసీ సంక్షేమ శాఖ సునీత, ఎస్సీ సంక్షేమ శాఖ అధికారి రాజ్ కుమార్, మైనారిటి సంక్షేమ శాఖ అధికారి చిత్రు, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి రఘువరన్, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి ప్రమోద్ కుమార్ పాల్గొన్నారు.

### హస్త పురం, బతుకమ్మ కాలనీల్లో

# ఎమ్మెల్యే గంగుల పర్యటన

**చురకలు ప్రతినిధి కరీంనగర్ ఆగస్టు 6:** కరీంనగర్ పట్టణం 13వ డివిజన్లోని అస్థపురం కాలనీ, బతుకమ్మ కాలనీ వాసులకు నీటిపారుదల శాఖ అధికా రులు గత ఐదు రోజుల క్రితం.. ఎల్ ఎండి డ్యాం కట్టనుండి 200 మీటర్ల దూరం ఉన్న పరిధిలో నివసిస్తున్న ఇంటి యజమానులకు .. డ్యామ్ సేఫ్టీ నిబం ధన ప్రకారం ప్రత్యామ్నయం చూసుకో వాలని నోటీసులు పంపారు. విషయం తెలుసుకున్న కరీంనగర్ శాసనసభ్యులు గంగుల కమలాకర్ నేడు ఆయా కాలనీలో బిఆర్ఎస్ నేతలతో కలిసి పర్యటించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గంగులకు కాలనీవాసులు వారు ఎదు ర్కొంటున్న సమస్యల గురించి కన్నీటి పర్యంతమౌతు వివరించారు. గత 30 ఏళ్లుగా ఇక్కడ



నివసిస్తున్నామని.. పట్టా ల్యాండ్ లని .. ప్రభుత్వం ఇచ్చిన భూము లు కావని... అప్పుడు ఇళ్ల నిర్మాణానికి పర్మిషన్ ఇచ్చారని, కరెంట్ ఇచ్చారని రోడ్లు వేశారని నల్ల బిల్లులు చెల్లిస్తున్నా మని.. ఇంటి పన్నులు చెల్లిస్తున్నామని 30 ఏళ్ల తర్వాత.. ఇప్పుడు డ్యామ్ సేఫ్టీ కోసం ప్రత్యామ్నాయం చూసుకోవాలని అధికారులు నోటీసు పంపించడంతో.. ఏం చేయాలో దిక్కుతోచడం లేదని.. రెక్కాడితే డొక్కాడని పరిస్థితిలో.. కాయ కష్టం చేసుకొని ఇక్కడ ఇల్లు నిర్మించుకున్నామని.. వాటిని కూలగొడతా అంటే మా బతుకేంటని దీనంగా ఎమ్మెల్యేతో గోడువెల్లబోసుకున్నారు. ఈ సందర్భంగా -2లో

# అర్హులందరికీ రేషన్ కార్డులు అందజేస్తాం

**- కలెక్టర్ సందీప్ కుమార్ ఝా**
**-రేషన్ కార్డుల జారీ నిరంతర ప్రక్రియ**
**-తంగళ్ళపల్లి మండలంలోని లబ్ధిదారులకు కే కే మహేందర్ రెడ్డితో కలిసి రేషన్ కార్డులు పంపిణీ చేసిన కలెక్టర్**





**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట ఆగస్టు -06 :** అర్హులైన పేదలందరికీ నూతన రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం నిరంతర ప్రక్రియ అని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా తెలిపారు. తంగళ్లపల్లి మండలం బద్దెనపల్లి లోని ఎస్ ఎస్ గార్డెన్స్ లో నూతన రేషన్ కార్డుల పంపిణి కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించగా, ముఖ్య అతిథిగా కలెక్టర్, కేకే మహేందర్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడారు. తంగళ్లపల్లి మండలంలోని అర్హులైన లబ్ధిదారులకు నూతన రేషన్ కార్డులు జారీ చేస్తున్నామని వెల్లడించారు. వీటి ద్వారా పేదలకు రేషన్ అందుతుందన్నారు. మండలంలో నూతనంగా 1397 కొత్త కార్డులు, ఇప్పటికే ఉన్న కార్డుల్లో 2224 మంది కుటుంబ సభ్యుల పేర్లను నమోదు చేసి అందిస్తున్నామని వెల్లడించారు. ప్రజల జీవనంలో రేషన్ కార్డు చాలా కీలకమైన డాక్యుమెంట్ , ఆధార్ కార్డు, కరెంట్ కనెక్షన్ , ప్రభుత్వ - 2లో

# అర్హులందరికీ రేషన్ కార్డులు అందజేస్తాం

**మొదటి పేజీ తరువాయి....** పథకాల అమలు వంటి అనేక కార్యక్రమాలకు రేషన్ కార్డు ఉపయోగపడుతుందని కలెక్టర్ తెలిపారు. ప్రతి లబ్ధిదారుడికి నెలకు 6 కిలోల సన్న బియ్యం రేషన్ దుకాణాల ద్వారా పంపిణీ చేయడం జరుగుతుందని వివరించారు. నూతన రేషన్ కార్డు ద్వారా ఇందిరమ్మ ఇండ్లు, ఫించన్ వంటి అనేక సంక్షేమ పథకాలకు అర్హత వస్తుందని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా స్పష్టం చేశారు. రేషన్ కార్డులను సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు.కే కే మహేందర్ రెడ్డి మాట్లాడారు. ప్రజా ప్రభుత్వం ఇచ్చిన హామీలను ఒక్కొకటి అమలు చేస్తూ ముందుకు వెళ్తుందని తెలిపారు. అన్ని వర్గాల సంక్షేమమే లక్ష్యంగా పథకాలు అమలు చేస్తుందని వివరించారు. ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డుల పంపిణీ, కుటుంబ సభ్యుల పేర్ల నమోదు, రైతు భరోసా, రైతు బీమా, రైతు రుణ మాఫీ, 500 లకే గ్యాస్ సిలిండర్, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, మహిళలకు ఉచిత బస్ ప్రయాణం, ఇందిరా మహిళా శక్తి కింద క్యాంటీన్లు, మిల్క్ పార్లర్, ఆర్ టీ సీ బస్సులు, పెట్రోల్ బంక్, ఫెర్టిలైజర్ దుకాణాలు ఇతర స్వయం ఉపాధి యూనిట్లు ఏర్పాటు చేయిస్తుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో సిరిసిల్ల మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ స్వరూపారెడ్డి, సిరిసిల్ల ఆర్డీవో వెంకటేశ్వర్లు, డి డబ్ల్యు ఓ లక్ష్మీరాజ్యం తహసిల్దార్ జయంత్ , సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ సాధనలో.. ఆచార్య జయశంకర్ కృషి మరువలేనిది

### -ప్రజా సంఘాల నేత పోలాడి రామారావు

**చురకలు ప్రతినిధి హుజురాబాద్ ఆగస్టు 6 :** తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర సాధనలో ఆచార్య జయశంకర్ పోషించిన పాత్ర చిరస్మరణీయమని, ఐదు దశాబ్దాలపాటు తెలంగాణ ప్రాంత అస్తిత్వానికి నీళ్ళు నిధులు నియామకాల్లో జరుగుతున్న అన్యాయాలను ఎలుగెత్తి చెప్పి ఉద్యమానికి మార్గదర్శకుడిగా నిలిచారని రైతు ప్రజాసంఘాల జాతీయ అధ్యక్షుడు పోలాడి రామారావు అన్నారు. ఆచార్య జయశంకర్ జయంతి సందర్భంగా బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ప్రజలను ఉద్యమం దిశగా, రాష్ట్ర సాధన కోసం అనుసరించాల్సిన వ్యూహాలను ఎత్తుగడలను అమలు చేసే దిశగా మలి దశ ఉద్యమ పోరాటంలో ప్రొఫెసర్ జయశంకర్ అందించిన స్ఫూర్తి మరువలేనిదని అన్నారు.రాష్ట్ర సాధనను ఆశగా, శ్వాసగా చేసుకొని ఆజన్మ బ్రహ్మచారిగా జీవించిన వ్యక్తి తెలంగాణ రాష్ట్ర స్వాప్నికుడు జయశంకర్ అని మలి దశ ఉద్యమానికి సిద్ధాంత కర్తగా నాలుగు కోట్ల ప్రజలలో ఆయన ఉద్యమ చైతన్యాన్ని రగిలించారని అన్నారు.తెలంగాణ రాష్ట్రం ఏర్పడినా, ఆ ఫలితాన్ని తన కళ్ళారా చూడకుండానే జీవితాంతం ఉద్యమానికి అంకితమై నిష్కల్మషంగా పోరాటం చేసిన గొప్ప నాయకుడని తెలంగాణ ప్రజల జాతి పిత గా నిలిచారని రామారావు అభివర్ణించారు. తెలంగాణ రాష్ట్ర సచివాలయం నెక్లెస్ రోడ్డు ఎదుట ప్రభుత్వ ఆధ్వర్యంలో ఆచార్య జయశంకర్ సార్ విగ్రహాన్ని నెలకొల్పాలని ఆయన డిమాండ్ చేశారు.

## హుజురాబాద్‌లో ఆచార్య జయశంకర్ జయంతి



**చురకలు ప్రతినిధి హుజురాబాద్ ఆగస్టు 6 :** హుజురాబాద్ మునిసిపాలిటీ కార్యాలయంలో బుధవారం తెలంగాణ సిద్ధాంతకర్త ఆచార్య జయశంకర్ జయంతి ఘనంగా నిర్వహించారు. మునిసిపల్ కమిషనర్ కేంసారపు సమ్మయ్య ఆధ్వర్యంలో జయశంకర్ చిత్రపటానికి పూలమాలలు వేసి సిబ్బంది నివాళు లర్పించారు. ఆయన తెలంగాణ రాష్ట్రం కోసం చేసిన ఉద్యమాన్ని గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ భూపాల్ రెడ్డి, అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

### హస్త పురం, బతుకమ్మ కాలనీల్లో

# ఎమ్మెల్యే గంగుల పర్యటన

**మొదటి పేజీ తరువాయి....** ఎమ్మెల్యే గంగుల నీటిపారుదల శాఖ అధికారితో మాట్లాడి.. పేదల జోలికి వస్తే ఊరుకునేది లేదని.. హైదరాబాదులోని హైడ్రలాగా ఇక్కడ చేస్తే ఊరుకునే ప్రసక్తే లేదని హెచ్చరించారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కలిసి ఇలాంటి దుశ్చర్యలకు పాల్పడుతున్నాయని విమర్శించారు. ఇప్పటికైనా కేంద్ర మంత్రి బండి సంజయ్ రాష్ట్ర మంత్రులు స్పందించి పేదలకు భరోసా ఇయ్యాలని కోరారు. పేదల ఇండ్లు కూలుస్తామంటే మాత్రం ఊరుకునే ప్రసక్తే లేదని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. బిఆర్ఎస్ పార్టీ అధినేత కేసిఆర్ , పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ బిఆర్ ఎస్ పార్టీ శ్రేణులతో



కలిసి వచ్చి అడ్డుకుంటామని హెచ్చరించారు. పేదల ప్రజల పక్షాన బిఆర్ఎస్ పార్టీ కొట్లాడుతుందన్నారు. కరీంనగర్ అంటేనే ఉద్యమాల ఖిల్లా అని.. ఇక్కడి ప్రాంత ప్రజలు ఎవరి జోలికి వెళ్ళరని వారి జోలికివస్తే మాత్రం ఊరుకోరని హెచ్చరించారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి వెంటనే నోటీసులు వెనక్కి తీసుకోవాలని పేదల జోలికి రావద్దని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే గంగులతో పాటు.. నగర బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు చల్ల హరిశంకర్, కొత్తపెల్లి మున్సిపల్ మాజీ చైర్మన్ రుద్రరాజు, డివిజన్ మాజీ కార్పొరేటర్ ఏవి రమణ, మాజీ కార్పొరేటర్లు దిండిగాల మహేష్, నక్క కృష్ణ, నాంపల్లి శ్రీనివాస్, గుగ్గిలపు శ్రీనివాస్, దుర్శేడ్ మాజీ ఉపసర్పంచ్ సుంకిశాల సంపత్ రావు, మాజీ అర్బన్ బ్యాంకు డైరెక్టర్ కర్ర సూర్య శేఖర్, సుడా మాజీ డైరెక్టర్ నీతి రవివర్మ, బిఆర్ఎస్ పార్టీ నాయకులు గడ్డం ప్రశాంత్ రెడ్డి, ధీరజ్ , రజనీకాంత్ ,నాగరాజు, శ్రీకాంత్, కాలనీవాసులు రాజమల్లు, మొగిలి ,గంగాధర్, చంద్రయ్య, కుమార్ , శ్రీధర్, కృష్ణయ్య , మాధవి అంజలి.. సుమారు 200 మంది కాలనీవాసులు.. తదితరులు పాల్గొన్నారు.

# జయశంకర్ ఆశించిన సామాజిక తెలంగాణకి ఉద్యమించాలి

**చురకలు విలేఖరి చిగురుమామిడి ఆగస్టు 6:** తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ఆజన్మాంతం పోరాటం చేసి తన జీవితాన్ని తెలంగాణకే అంకితం చేసిన దార్శినికుడు ఆచార్య జయశంకర్ అని ఆయన సేవలను కొనియాడారు. చిగురుమామిడి మండల కేంద్రంలో మండల విశ్వబ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో జయశంకర్ సార్ జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. జయశంకర్ చిత్రపటానికి పూల మాలవేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా గీకురు రవీందర్ మాట్లాడుతూ నాలుగున్నర కోట్ల తెలంగాణ ప్రజల ఆకాంక్షకు ప్రతీక అని, తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు పునాదులు




వేసిన గొప్ప దార్శనికుడు ఆచార్య కొత్తపల్లి జయశంకర్ సార్ అని అన్నారు. ఆయన జీవితాన్ని తెలంగాణకే అంకితం చేసి తెలంగాణ జాతిపితగా వెలుగొందిన మహనీయుడు జయశంకర్ సార్. తెలంగాణ తొలి ఉద్యమ కాలంనాడే నాన్-ముల్కి గో బ్యాక్ మరియు ఇడ్లీ సాంబార్ గో బ్యాక్ ఉద్యమాలతో తెలంగాణలో నిప్పు రాజేసి, మలిదశ ఉద్యమంలో తెలంగాణ ఏర్పాటుకు దశా దిశా నిర్దేశించిన సైద్యంతిక వాది అని గీకురు రవీందర్ పేర్కొన్నారు. నీళ్లు, నిధులు, నియామకాలలో వివక్షత లేని సామాజిక తెలంగాణ కోసం నిరంతరం పోరాడారన్నారు. ఆచార్య జయశంకర్ ఆశయాలను కొనసాగిస్తూ, సమాజంలో అంతరాలు లేని సామాజిక తెలంగాణ కోసం పాటుపడి, తాను కన్నా కలలను నిజం చేయడానికి ఉద్యమించాలన్నారు. ఈ కార్యక్రమంలో విశ్వబ్రాహ్మణ సంఘం, బీసీ సంక్షేమ సంఘం మండల అధ్యక్షుడు శ్రీరామోజు రాజ్ కుమార్, ప్రధాన కార్యదర్శి గొల్లపల్లి సదాచారి, ఉపాధ్యక్షుడు అనువోజు బాలకృష్ణమాచారి, విశ్వకర్మ నాయకులు చొప్పదండి సుధాకర్, అనువోజు చిరంజీవి, ఇంద్రయ్య, గొల్లపెల్లి తిరుపతయ్య, కందుకూరి సత్యనారాయణ, శ్రీరామోజు రాములు, వడ్లురి రాజయ్య, వడ్లూరి నరేష్, చొప్పదండి రాజయ్య, సాయి కృష్ణ, భరత్, బహుజన నాయకులు కూతాడి కొమురయ్య, నిలిగొండ కిషన్, పెనుకుల తిరుపతి, వేల్పుల సదానందం, మార్క రాజ్ కుమార్, మల్లం బాలయ్య, రాజయ్య, వెంకటరాజం, రాజమల్లు తదితరులు పాల్గొన్నారు.

# వరలక్ష్మీ వ్రత వేడుకలకు ముస్తాబైన మహాశక్తి ఆలయం

**చురకలు ప్రతినిధి కరీంనగర్ ఆగస్టు 6:** కరీంనగర్ పట్టణం చైతన్యపురిలోని ముగ్గురు అమ్మవార్లు మహాదుర్గ, మహాలక్ష్మి, మహాసరస్వతి ల మహిమాన్విత దివ్య క్షేత్రం మహాశక్తి దేవాలయం వరలక్ష్మి వ్రత వేడుకలకు ముస్తాబైంది. జగద్గురు శంకరాచార్య హంపి విరూపాక్ష విద్యారణ్య పీఠాధిపతులు విద్యారణ్య భారతి స్వామి వారి ఆశీస్సులతో ఈనెల 7, 8 తేదీల్లో గురువారం, శుక్రవారం రోజున మహాశక్తి దేవాలయంలో ప్రత్యేక ఫల పంచామృతాభిషేకం, మంగళద్రవ్యభిషేకం పూజలు, వరలక్ష్మి వ్రతం ను నిర్వహిస్తున్నారు. 7వ తేదీ గురువారం రోజున సాయంత్రం 7 గంటలకు గణపతి, మహాదుర్గా, మహాలక్ష్మి, శ్రీ మహాసరస్వతి అమ్మవార్లకు ఫల పంచామృతాభిషేకం, మంగళద్రవ్యాభిషేకం జరుగుతుందని





అలాగే 8వ తేదీ శ్రావణ శుక్రవారం - వరలక్ష్మి వ్రతం సందర్భంగా ఉదయం 7.30 గంటలకు అమ్మవార్లకు ప్రత్యేక అలంకరణ, అనంతరం దూప దీపా నైవేద్యం, మహాహారతి, సాయంత్రం 6.30 గంటలకు వరలక్ష్మి వ్రతము, సామూహిక కుంకుమార్చన అనంతరం తీర్థ ప్రసాద వినియోగం చేపట్టనున్నారు. ఆలయాన్ని మొత్తం పూలతో, విద్యుత్ దీపాలతో అలంకరించనున్నారు. మహాశక్తి దేవాలయంలో వరలక్ష్మి వ్రతానికి ఎంతో విశిష్టత ఉంది. ముఖ్యంగా ఇక్కడి దేవాలయంలో కొలువైన శ్రీ మహాలక్ష్మి అమ్మవారిని భక్తులు అదృష్ట దేవతగా భావిస్తుంటారు. ఆలయంలో వరలక్ష్మి వ్రతం చేపట్టిన మహిళలకు లక్ష్మీదేవి అనుగ్రహం, సకల సంపదలు, కుటుంబాల శ్రేయస్సు లభిస్తుందని ప్రగాఢంగా విశ్వసిస్తుంటారు. వరలక్ష్మి వ్రతం సందర్భంగా దేవాలయానికి తరలివచ్చే అశేష భక్తులను దృష్టిలో ఉంచుకొని ఆలయ నిర్వహకులు తగిన ఏర్పాట్లు చేస్తున్నారు. ఎండతీవ్రత ఉన్నందున త్రాగునీరు, పెండల్స్, కూలర్స్ కూడా ఏర్పాటు చేయనున్నారు. 7, 8 తేదీల్లో శ్రీ మహాశక్తి దేవాలయంలో జరిగే ప్రత్యేక పూజ కార్యక్రమాలు, వరలక్ష్మీ వ్రత వేడుకలకు సమస్త భక్తులు తరలివచ్చి అమ్మవార్ల అనుగ్రహం పొందగలరని ఆలయ నిర్వాహకులు కోరారు.

## తిమ్మపుర్ అంగన్వాడి కేంద్రలలో తల్లిపాల వారోత్సవాలు



**చురకలు విలేకరి ఇబ్రహింపట్నం అగష్టు (06):** జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండలం లోని తిమ్మపుర్ గ్రామంలో అంగన్వాడీ కేంద్రంలో బుధవారం తల్లిపాల వారోత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా అంగన్వాడి టిచర్లు, ఎఎన్ ఎం లు తల్లిపాలపై గర్భిణీలకు బాలింతలకు అవగాహన కల్పించారు. గర్భిణీగా ఉన్నప్పుడే తల్లిపాల పట్ల అవగాహన కలిగి ఉండలని, బిడ్డ పుట్టిన వెంటనే ముర్రుపాలు పట్టించాలని, కేవలం ఆరు నెలల వరకు తల్లిపాలు ఇవ్వాలని, ఆరు నెలల తర్వాత అదనపు ఆహారం మొదలు పెట్టి తల్లి బిడ్డకు కనీసం రెండు సంవత్సరాలు తల్లిపాలు కొనసాగిస్తూ ఆహారం పెట్టాలన్నారు. ముర్రుపాలు బిడ్డకు మొదటి టీకా లాగా పని చేస్తాయని, తల్లిపాలు సులువుగా జీర్ణం అవుతాయి ,తల్లిపాలు తాగడం వలన బిడ్డ ఆరోగ్యంగా సురక్షితంగా ఉంటుందని, డబ్బాపాల వలన ఇన్ఫెక్షన్స్ వస్తాయన్నారు. అందుకనే బిడ్డకు తల్లిపాలు పట్టించాలని అవగాహన కల్పించారు. అనతరం పిల్లలకు అన్నప్రాసన చేశారు. ఈకార్యక్రమంలో అంగన్వాడి టిచర్లు రాజేశుని గిరిజ,మరిగడ్డ రత్నమాల ,ఎఎన్ ఎం సలీమ్ మున్నిసా, ఆశ లత తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ సరఫరాలో అంతరాయం

### -ఇబ్రహింపట్నం విద్యుత్ శాఖ ఇంజనీర్ సతీష్

**చురకలు విలేకరి ఇబ్రహింపట్నం అగష్టు (06):** జగిత్యాల జిల్లా ఇబ్రహింపట్నం మండలం లోని గోదుర్ గ్రామంలోని 33/11 విధ్యుత్ సబ్ స్టేషన్ పరిధిలో గురువారం విధ్యుత్ మరమ్మతుల నేపథ్యంలో విధ్యుత్ అంతరాయం కలుతుదని ఇబ్రహింపట్నం ఎఇ సతిష్ బుధవారం తెలిపారు. ఈసందర్భంగా అయన మాట్లాడుతూ ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు విధ్యుత్ నిలిపివేయడం జరుగుతుంది. కావున సబిస్టేషన్ పరిదిలోని గోదుర్, తిమ్మపుర్,తిమ్మపుర్ తండ,ఫకీర్ కోండాపుర్, యామపుర్, వేములకుర్తి, బర్దిపుర్, ములరాంపుర్ గ్రామలలోని వైర్ల క్రింద ఉన్న చెట్ల కోమ్మల తోలగింపు జరుగుతున్నందున, విద్యుత్అంతరయంకు వినియోగదారులు,రైతులు సహకరించాలని ఎఇ పెర్కోన్నారు.

## వర్షకొండ అంగన్వాడీలలో సాముహిక సీమంతాలు



చురకలు విలేకరి ఇబ్రహింపట్నం అగష్టు (06): జగిత్యాల జిల్లా ఇబ్రహింపట్నం మండలం లోని వర్షకోండ గ్రామంలో అంగన్వాడి కేంద్ర లలో తల్లి పాల వారోత్సవాల సందర్భంగా బుధవారం అంగన్వాడి కేంధ్రలలో తల్లిపాల వారోత్సవాల సందర్భంగా గర్భిణీ స్త్రీలకు సాముహిక శ్రీమంతల ను నిర్వహించారు.అనతరం తల్లి పాల విషిష్ఠత తదితర సుచనలను గర్బిణి స్త్రీలకు వివరించారు.పౌష్టికాహారం పంపిణీ చేశారు.ఈకార్యక్రమంలో ఆరోగ్య సిబ్బంది పిహెచ్ ఎన్ ఓ హైమలత,హెచ్ ఈఓ కృపకర్,ఎంఎల్ హెచ్ పి గణేష్, ఎఎన్ ఎం భవని,అంగన్వాడి టిచర్లు నీలిమ,పద్మావతి, త్రివేణి,చిన్నగంగు,ఆశ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# జంతర్ మంతర్ న్యూ ఢిల్లీ బిసిలకు రిజర్వేషన్‌లు ఇవ్వాల్సిందే

### -రాజధాని ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ మెట్ పల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ కూన గోవర్ధన్




**చురకలు ప్రతినిధి మెట్ పల్లి , ఆగస్ట్ :06 :** బిసిలకు 42శాతం రిజర్వేషన్లు ఇవ్వాల్సిందే అని మెట్ పల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కూన గోవర్ధన్ పునరుద్ఘాటించారు. బిసిలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలని దేశ రాజధాని ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి మరియు తెలంగాణ రాష్ట్ర పిసిసి అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ సారధ్యంలో చేపట్టిన పోరు బాట మహాధర్నాలో మెట్ పల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కూన గోవర్ధన్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మా నాయకుడు రాహుల్ గాంధీ భారత్ జోడో యాత్ర చేసిన సందర్భంగా బడుగు బలహీన వర్గాల ప్రజల స్థితిగతులను స్వయంగా ఆయన గమనించారని, వారికి విద్య , ఉద్యోగ, ఉపాధి అవకాశాలే కాకుండా చట్టసభల్లో సైతం రిజర్వేషన్లు అవసరమని ఆయన భావించారని అందుకే కాంగ్రెస్ పార్టీ తన ఎన్నికల మెనిఫెస్టో లో బిసిలకు రిజర్వేషన్లు అమలు చేస్తామని హామి ఇచ్చామని గుర్తు చేశారు. ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కాంగ్రెస్ పార్టీ బిసిలకు రిజర్వేషన్ అమలు చేసి వారికి రాజ్యాధికారం ఇవ్వాలని రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి రాష్ట్రంలో కుల గణన చేయించి, నిపుణుల కమిటీ ఏర్పాటు చేసి, వారితో చర్చించి, అసెంబ్లీ లో బిసి రిజర్వేషన్ బిల్లు పెట్టి, బిసిలకు రిజర్వేషన్ ఆవశ్యకత పైన చర్చించి , అన్ని పార్టీలు ఏకగ్రీవంగా బిసి రిజర్వేషన్ బిల్లు ఆమోదించి, కేంద్రానికి పంపించామని , కేంద్రంలో ఉన్న బిజేపి ప్రభుత్వం బిసిల హక్కులను కాలరాసే ప్రయత్నం చేస్తున్నారని ఆయన ఆరోపించారు. బిసిలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయాల్సిందేనని, వారికి విద్య ఉద్యోగ ఉపాధి అవకాశాలు లభించాలన్నా, వారు చట్ట సభల్లో ప్రాతినిధ్యం వహించాలన్నా రిజర్వేషన్లు అవసరమని ఎంతైనా ఉందని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో , మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఎంపిలు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## సైబర్ నేరాలపై విద్యార్థులకు అవగాహన




**చురుకలు ప్రతినిధి మెట్ పల్లి, ఆగస్ట్ 06 :** పట్టణంలోని జ్ఞానోదయ డిగ్రీ కళాశాల విద్యార్థులకు బుధవారం మెట్ పల్లి పోలీస్ శాఖ వారు సైబర్ క్రైమ్ పట్ల అవగాహనా కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ కిరణ్ కుమార్ మాట్లాడుతూ.. నేడు టెక్నాలజీ తో పాటు మోసాలు పెరగాయని విద్యార్థులకు వివరించారు. చదువుకున్న వారే ఎక్కువ సంఖ్యలో సైబర్ మోసాలకు బలి అవుతున్నారని కాబట్టి సైబర్ మోసాల పట్ల తల్లి దండ్రులకు, బంధువులకు అవగాహన కల్పించాలని విద్యార్థులకు సూచించారు. అనంతరం కళాశాలకు వచ్చిన ఎస్ఐ ని మర్యాదపూర్వకంగా కళాశాల కరస్పాండెంట్ ఇల్లెందుల శ్రీనివాస్ సాల్వతో సన్మానం చేశారు .ఈ కార్యక్రమంలో కళాశాల కరస్పెండెంట్ ఇల్లెందుల శ్రీనివాస్ ప్రిన్సిపాల్ వెంకట కుమార్ వైస్ ప్రిన్సిపాల్ రాజు అధ్యాపకులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు

## ఓటర్ల టీ పోల్ సాఫ్టువేర్ మ్యాపింగ్ చెయ్యాలి

### జగిత్యాల జిల్లా సిఇఓ గౌతమ్ రెడ్డి



**చురకలు విలేకరి ఇబ్రహింపట్నం అగష్టు (06):** ఓటర్ల టీ పోల్ సాఫ్టువేర్ మ్యాపింగ్ చెయ్యాలని జగిత్యాల జిల్లా సిఇఓ గౌతమ్ రెడ్డి అన్నారు. జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండల కేంద్రం లో జగిత్యాల సిఇఓ గౌతమ్ రెడ్డి బుధవారం పర్యటించారు. ఈసందర్భంగా ఎంపిడిఓ, పిఆర్ ఎఇ,, ఎపిఓ , ఎపియం లతో సమావేశం నిర్వహించి పలు అంశాల పైన చర్చించారు.అనతరం ఐకపి కార్యలయం ను విఓఎలకు తగు సూచనలు జారీ చేశారు. ఇందిరమ్మ ఇళ్లను త్వతగతిన పుర్తి చేయాలని, అలాగే నిర్మాణంలో ఉన్న అంగన్వాడీ కేంద్రాల భవనములు,గ్రామ పంచాయతీ భవనములు పూర్తి చేయాలని పిఆర్ ఎఇ ని సుచించారు. మండల పరిషత్ కార్యాలయంలో గ్రామ పంచాయతీ ఎన్నికల కి సంబంధించిన పంచాయతీ ల వారిగా ఓటర్లను టీ పోల్ సాఫ్టువేర్ లో జాగ్రత్తగా మ్యాపింగ్ చెయ్యాలని సాఫ్ట్ వేరును పరిశీలించారు. ఈ కార్యక్రమం లో ఎంపిడిఓ సలిం,పిఆర్ ఎఇ అభినవ్ ,ఎపిఓ కోమురయ్య, ఎపియం శంకర్,మండలపరిషత్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఇంద్రసేన అధ్యక్షుడుగా అమ్ముల ప్రవీణ్



**చురుకలు ప్రతినిధి మెట్ పల్లి , ఆగస్ట్ 06 :** పట్టణ ఇంద్రసేన అధ్యక్షుడు గా అమ్ముల ప్రవీణ్ ఏక గ్రీవంగా ఎన్నికయ్యారు. చెన్న కేశవ స్వామి ఆలయంలో నిర్వహించిన మీటింగు లో యూత్ సభ్యులు ప్రవీణ్ ను ఏక గ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ప్రవీణ్ మాట్లాడుతూ తనను ఏక గ్రీవంగా ఎన్నుకున్న యూత్ సభ్యులకు ధన్యవాదాలు తెలిపారు. యూత్ అభ్యున్నతికి శాయశక్తుల కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో యూత్ సభ్యులు పాల్గొన్నారు.

## వివాహ వేడుకల్లో ఐజెయు జిల్లా అధ్యక్షుడు



**చురుకలు ప్రతినిధి మెట్ పల్లి, ఆగస్ట్ 06 :** టియుడబ్ల్యూజే(ఐజేయు) మెట్ పల్లి ప్రెస్ క్లబ్ గౌరవాధ్యక్షుడు మాసుల ప్రవీణ్ కూతురి వివాహ వేడుకలకు ఐజేయు జిల్లా అధ్యక్షుడు చీటి శ్రీనివాసరావు హాజరయ్యారు. ఈ సందర్భంగా మెట్ పల్లి టి యు డబ్ల్యూజే ఐజేయు ప్రతినిధులు ఆయనకి సాదర స్వాగతం పలికారు. ఐజేయు జిల్లా అధ్యక్షుడు చిటి శ్రీనివాసరావు నూతన దంపతులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో ఐజేయు జగిత్యాల జిల్లా కార్యవర్గ సభ్యులు, మెట్ పల్లి ప్రెస్ క్లబ్ కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

## ఎండపల్లిలో జయశంకర్ సార్ జయంతి వేడుకలు



**చురకలు విలేకరి ఎండపల్లి ఆగస్టు 06:** జయశంకర్ లేకపోతే తెలంగాణ పురుడు పోసుకునేది కాదు : ఎండపల్లి మండల విశ్వబ్రాహ్మణులు జగిత్యాల జిల్లా ఎండపల్లి మండల కేంద్రం లోని రెవెన్యూ శాఖ కార్యాలయం వద్ద బుధవారం తెలంగాణ సిద్ధాంత కర్త, విశ్వకర్మ ముద్దు ప్రొఫెసర్ ఆచార్య కొత్తపల్లి జయశంకర్ సార్ 91 వ జయంతి వేడుకలను ఎండపల్లి మండల విశ్వబ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. తెలంగాణ రాష్ట్ర సిద్ధాంత కర్త జయ శంకర్ సార్ చిత్రపటానికి ఎండపల్లి మండల విశ్వబ్రాహ్మణ సంఘం అధ్యక్షుడు సీపెల్లి శంకర్, మండలం లోని విశ్వబ్రాహ్మణులు, వెల్గటూర్ మండల ప్రజా పరిషత్ మాజీ అధ్యక్షుడు పొనుగోటి శ్రీనివాస రావు, రాజారాంపల్లి గ్రామ తాజా మాజీ సర్పంచ్ గెల్లు చంద్ర శేఖర్ యాదవ్ పూల మాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఎండపల్లి మండల విశ్వబ్రాహ్మణ సంఘం ప్రధాన కార్యదర్శి నాగసముద్రాల శ్రీనివాస్, కోశాధికారి మడుప మనోహర్, ఉపాధ్యక్షుడు సింహరాజు సత్యనారాయణ మరియు రాజారాంపల్లి, కొత్తపేట, గుల్లకోట, పాతగూడూరు, ముంజంపల్లి గ్రామాల విశ్వబ్రాహ్మణ సంఘాల అధ్యక్షులు మడుప సత్యనారాయణ, పాలోజి శ్రీనివాస్, సింహరాజు లక్ష్మీణా చారి, చింతల రమేష్, సజ్జనపు శ్రీనివాస్, ఎండపల్లి పట్టణ విశ్వబ్రాహ్మణ సంఘం యువజన సంఘం అధ్యక్షుడు మడుప శ్రీకాంత్, ఎండపల్లి మండల పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి స్వామి గుడి ధూప దీప నైవేద్య నిత్య అర్చకుడు తిప్పర్తి గౌరయ్య పాల్గొన్నారు.

## ట్యాంక్ బండ్ పై ప్రొఫెసర్ జయశంకర్ సార్ విగ్రహం ఏర్పాటు చేయాలి

### -బీసీ న్యాయవాదుల సంఘం జిల్లా అధ్యక్షుడు కూర్మాచలం ఉమా మహేష్



**చురకలు విలేఖరి, జగిత్యాల, ఆగస్ట్ 6 :** జగిత్యాల జిల్లా కేంద్రం లో ఎస్.కే. ఎన్.ఆర్ ప్రభుత్వ డిగ్రీ, పీజీ కళాశాల వద్ద బీసీ న్యాయవాదుల సంఘం ఆధ్వర్యంలో ప్రొఫెసర్ జయశంకర్ సార్ జయంతి ఉత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బీసీ న్యాయవాదుల సంఘం జిల్లా అధ్యక్షుడు కూర్మాచలం ఉమా మహేష్ మాట్లాడుతూ.. తెలంగాణ జాతిపిత ప్రొఫెసర్ జయశంకర్ సార్ ఆశయాలను యువత ముందుకు తీసుకువెళ్లాలని కోరారు. భవిష్యత్ తరాలకు జయశంకర్ సార్ జీవిత చరిత్ర తెలిసేలా రాష్ట ప్రభుత్వం ఆయన జీవిత చరిత్రను విద్యార్థులకు పాఠ్యాంశంగా చేర్చాలని ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వం జయశంకర్ సార్ పేరిట ఒక పథకాన్ని ప్రవేశపెట్టి విద్యారంగ అభివృద్ధికి కృషి చేయాలని, ఆర్థికంగా వెనుకబడిన విద్యార్థులకు ఆర్థికంగా చేయుతా అందించాలని, నిరుద్యోగ యువతకు ప్రత్యేక శిక్షణ కార్యక్రమాలు చేపట్టాలని తెలిపారు. అదేవిధంగా గత ప్రభుత్వం జయశంకర్ సార్ కి సరైన గౌరవం అందించలేదని...ప్రభుత్వం రాష్ట సచివాలయంలో , ట్యాంక్ బండ్ పై జయశంకర్ సార్ విగ్రహం ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రాష్ట ప్రభుత్వం వెంటనే తెలంగాణ జాతిపితగా జయశంకర్ సార్ ను అధికారికంగా గుర్తించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమకారుడు ప్రహ్లాద శ్రీనివాస్ ( అభి) , కండెల మహేష్, పవన్, స్వామి, జగన్నాథ్, తదితరులు పాల్గొన్నారు.

# వెల్గటూర్ ఉమ్మడి మండలంలో పిఎస్ఆర్ పర్యటన



**చురకలు, విలేఖరి, వెల్గటూర్, ఆగస్ట్ 6 :** జగిత్యాల జిల్లా వెల్గటూర్,ఎండ పల్లి మండలాల్లో కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు మాజీఎంపీపీ పొను గోటి శ్రీనివాసరావు బుధవారం పలుగ్రామాల్లో పర్యటించారు. వెల్గటూర్ లో జరిగిన వివాహ శుభకార్యంలో పాల్గొని ఎండపల్లి విశ్వబ్రాహ్మణసంఘం ఆధ్వర్యం లో నిర్వహించిన,తెలంగాణ రాష్ట్ర సాధన సిద్దాంతకర్త దివం గత ప్రొఫెసర్ జయశంకర్ సార్ జయంతి ఉత్సవంలో పాల్గొని చిత్రపటానికి పూల మాలవేసి నివాళులర్పించారు. కొత్తపేట లో వివాహ ఆహ్వానపత్రిక అంద జేసిన కుటుంబానికి 5 వేల నగ దు ఆర్థిక సహాయం అందించా రు.వెల్గటూర్ లో నిర్మిస్తున్న అయ్యప్ప ఆలయ పనులను పరిశీలించారు. వెల్గటూర్, చర్లపల్లి, రాజారాంపల్లిలోని బాధిత కుటుంబాలను పరామ ర్శించారు.వెల్గటూర్ కాంగ్రెస్ నాయకుడు బందెల ఉదయ్ కుమార్ జన్మదినోత్సవ కార్యక్ర మంలో పాల్గొన్నారు.ఈయన వెంట చుక్క శంకర్ రావు, నూనె శ్రీనివాస్,గెల్లి శేఖర్,జాడి రాజేష్, బి.రామస్వామి, లక్కాకుల శ్రీనివాస్, గాజుల రవికుమార్, రామ్దేని కోటయ్య, బోడకుంటి రమేష్,గోపతి నరేష్ , యాగండ్ల గంగయ్య,మెరుగు మురళీ, దావుల లక్ష్మన్ దేవి అఖిల్, ముచ్చర్ల తిరుపతి, మహేష్ , గంగాధర్, మొగిలి,రాకేష్,తదితరులు పాల్గొన్నారు.

## బైక్‌ను డీకొట్టిన ఆర్టీసీ బస్సు

### వ్యక్తికి తీవ్ర గాయాలు



**చురకలు, విలేఖరి, వెల్గటూర్, ఆగస్ట్ 6.:** జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండలం కప్పర్రావుపేట రాష్ట్ర రహదారి నుండి కిషన్రావుపేట కు వెళ్లే రోడ్డు సమీపంలో బుధవారం కరీంనగర్ నుండి మంచిర్యాల వెళుతున్న ఆర్టీసీ బస్సు మోటా ర్ బైక్ ను డీకొట్ట డంతో బైక్ పై వస్తున్న ఇద్దరు వ్యక్తుల్లో ఒకరికి తీవ్రగాయాలు కాగా మరోవ్యక్తికి స్వల్ప గాయా లైనట్లు తెలిసింది. వెంటనే 108 అంబులెన్స్ లోవారిని ఆసుపత్రి కి తరలించారు.బస్సు డ్రైవర్ ముందున్న వాహనాన్ని ఓర్టెక్ చేస్తుండగా బైక్ ఎదురుగా రావడంతో తప్పించే ప్రయత్నం చేసినప్పటికి బైక్ ను ఢీ కొట్టిన ట్లు తెలిసింది. తీవ్రగాయాలైన వ్యక్తి వెల్గటూర్ మండలం పాశి గామ గ్రామానికి చెందినవాడని మరోవ్యక్తి అతని బంధువుని తెలుస్తుంది. వివరాలు తెలియాల్సి ఉంది.

## కాంగ్రెస్ ఆధ్వర్యంలో మండల బిసి సెల్ అధ్యక్షుడి జన్మదినం



**చురకలు, విలేఖరి, వెల్గటూర్, ఆగస్ట్ 6.** జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండల కేంద్రంలో బుధవారం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షు డు తాటిపర్తి శైలెందర్ రెడ్డి ఆధ్వర్యంలో మండల బిసి సెల్ అధ్యక్షుడు బందెల ఉదయ్ గౌడ్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు.కేకు కత్తిరించి స్వీట్లు పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మెరుగు మురళి గౌడ్,ఏఎంసి వైస్ చైర్మన్ గొల్ల తిరుపతి, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు పుదరి రమేష్, మాజీ ఉప సర్పంచ్ గుండాటి సందీప్ రెడ్డి, కస్తూరి తిరుమలేష్, వెలగందుల సంతోష్, గుమ్ముల అజయ్, ధావుల శశి, రామిళ్ల లక్ష్మణ్, ఎనగందుల నరేష్, ఇంజాపూరి రాకేష్, ఒరగంటి రాజు పాల్గొన్నారు.

## జిల్లా రవాణాశాఖ కార్యాలయంలో ఏసిబి సోదాలు



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, ఆగస్టు 6:** జగిత్యాల జిల్లా రవాణాశాఖ కార్యాలయంలో బుధవారం ఏసిబి అధికారులు దాడులు నిర్వహించగా, లంచం తీసుకుంటూ జిల్లా రవాణాశాఖ అధికారి భద్రు నాయక్, అతని వ్యక్తిగత డ్రైవర్ ఏసిబి అధికారులకు పట్టుబడ్డారు. కోరుట్లకు చెందిన శశిధర్ యొక్క జెసిబి పత్రాలు సరిగా లేవని ఇటీవలే జెసిబిని సీజ్ చేసి శశిధర్ ఫోన్ను కూడా అధికారులు తమతో తీసుకెళ్లారు. శశిధర్ ఫోన్ను తిరిగి ఇవ్వడానికి రూ.35 వేల లంచం డిమాండ్ చేయగా, శశిధర్ రూ.22 వేలకు బేరం కుదుర్చుకున్నారు. బుధవారం శశిధర్ ఏసిబి అధికారులను ఆశ్రయించగా, డిటివో భద్రు నాయక్ తన వ్యక్తిగత డ్రైవర్ ద్వారా రూ.22 వేల లంచం తీసుకుంటుండగా ఏసిబి అధికారులు రెడ్ హ్యాండెడ్ పట్టుకున్నారు. డిటివో భద్రు నాయక్, డ్రైవర్లపై కేసు నమోదు చేసి కోర్టుకు తరలించినట్లు ఏసిబి డిఎస్పీ విజయ్ కుమార్ తెలిపారు. ఈనెల 31న పదవి విరమణ పొందాల్సిన జిల్లా రవాణా శాఖ అధికారి భద్రు నాయక్ ఏసిబికి చిక్కడం జిల్లాలో సంచలనంగా మారింది.

## అంతర్ జిల్లా దొంగ అరెస్టు



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, ఆగస్టు 6:** అంతర్ జిల్లా దొంగను అరెస్టు చేసి రిమాండ్ కు తరలించినట్లు జగిత్యాల డిఎస్పీ రఘుచందర్ తెలిపారు. బుధవారం జగిత్యాల టౌన్ పోలీస్ స్టేషన్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ జిల్లా కేంద్రంలోని శంకులపల్లె చౌరస్తా వద్ద పోలీసులు వాహన తనిఖీలు చేస్తున్న క్రమంలో అత్తినేని చంద్రమోహన్ అనే నిందితున్ని అదుపులోకి తీసుకొని విచారించగా, గతంలో 7 దొంగతనాలు చేసినట్లు నిందితుడు ఒప్పుకున్నట్లు వెల్లడించారు. అతని వద్ద నుండి 16 తులాల బంగారు ఆభరణాలు, ఓ ద్విచక్రవాహనాన్ని స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. నిందితుడు గతంలో పిడియాక్ట్ కింద జైలుకు వెళ్లడాన్ని, అతనిపై 25 క్రిమినల్ కేసులు ఉన్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో టౌన్ ఇన్స్ పెక్టర్ కరుణాకర్, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ ఉద్యమ స్ఫూర్తి ప్రధాత ప్రొ.జయశంకర్

### మాజీ జడ్పీ చైర్పర్సన్ దావ వసంత సురేష్



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, ఆగస్టు 6 :** తెలంగాణ ఉద్యమ స్ఫూర్తి ప్రధాత ప్రొ. జయశంకర్ అని, ఆయన ఆశయసాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని జగిత్యాల మాజీ జడ్పీ చైర్పర్సన్ దావ వసంత సురేష్ అన్నారు. బుధవారం ప్రొ.జయశంకర్ జయంతి సందర్భంగా కరీంనగర్ రోడ్డులోని రిజిస్ట్రేషన్ కార్యాలయం వద్ద గల ఆయన విగ్రహానికి బిఆర్ఎస్ శ్రేణులతో కలసి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా దావ వసంత మాట్లాడుతూ 6 దశాబ్దల నుండి తెలంగాణకు జరుగుతున్న అన్యాయాలపై పోరాడిన ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర అవశ్యకతను ప్రపంచానికి తెలియజెప్పిన మహానీయులు ప్రొ.జయశంకర్ అని అన్నారు. ఈ కార్యక్రమంలో విశ్వబ్ర హ్మణ సంఘ జిల్లా అధ్యక్షుడు టివి. సత్యం, నాయకులు ఆనందరావు, వోల్లెం మల్లేశం, మాజీ ఏఎంసి వైస్ చైర్మన్ ఆసీఫ్ పాల్గొన్నారు.

# పింఛను పెంచే దాకా పోరాటం..

### -ప్రతి పెన్షన్ దారునికి ప్రభుత్వం 40 వేలు బాకీ
### -ప్రభుత్వాన్ని నిలదీయాల్సిన ప్రతిపక్షనేత కెసిఆర్ విఫలం
### -జగిత్యాల సన్నాహక సదస్సులో మందకృష్ణ మాదిగ



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, ఆగస్టు 6:** ప్రభుత్వం చేయూత పింఛన్లను పెంచేదాకా పోరాటం చేస్తామని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని ఎల్జి గార్డెన్లో దివ్యాంగుల హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో నిర్వహించిన మహాగర్జన సన్నాహక సభకు ఆయన హాజరై మాట్లాడారు. అధికారంలోకి రాగానే దివ్యాంగులకు రూ. 6వేలు, వృద్ధులకు రూ. 4వేల పింఛన్ పెంచుతామని హామీ ఇచ్చిన రేవంత్ రెడ్డి మోసం చేశారని ఆరోపించారు. 20 నెలలైనా పింఛన్లు పెంచకపోవడంతో ప్రతి లబ్ధిదారుకు ప్రభుత్వం రూ. 40 వేలు బాకీ ఉందన్నారు. ప్రభుత్వాన్ని నిలదీయాల్సిన ప్రతిపక్ష నేత కేసీఆర్ విఫలమయ్యారని విమర్శించారు. ఒత్తిడి తెచ్చేందుకు ఈనెల 13న హైదరాబాదులో భారీ బహిరంగ సభ నిర్వహిస్తున్నామని, పింఛన్దారులు హాజరై జయప్రదం చేయాలని కోరారు. పలువురు దివ్యాంగులు తమ బాధలను వివరించారు. ఈ కార్యక్రమంలో ఎంఎస్పీ ఎంఆర్పిఎస్ అధ్యక్షులు దమాల గంగారాం, సురుగు శ్రీనివాస్, ఎంఎస్పి జిల్లా అధికార ప్రతినిధి బెజ్జంకి సతీష్, కార్యదర్శి ముత్తు, సీనియర్ నాయకులు నక్క సతీష్, బొల్లె అనిల్, బలే శంకర్,జగిత్యాల నియోజకవర్గం ఇంచార్జ్ బొల్లారపు దివాకర్, కో ఇంచార్జి పొడేటి సునీల్, నలవాల లక్ష్మణ్, బీర్పూర్ మండలం అధ్యక్షులు సుద్దాల తిరుపతి, తదితరులు పాల్గొన్నారు.

# చర్లపల్లిలో భారాసా విస్తృతస్థాయి సమావేశం



**చురకలు విలేకరి, ఎండపల్లి, ఆగస్టు 6:** ఎండపల్లి మండలం చర్లపల్లి గ్రామంలో మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ ఆదేశాల మేరకు మండల భారాస పార్టీ ఆధ్వర్యంలో పార్టీ విస్తృతస్థాయి సమావేశం నిర్వహించారు. ముందుగా ప్రొఫెసర్ జయశంకర్ జయంతిని పురస్కరించుకొని వారి విగ్రహానికి పాలాభిషేకం చేసి పూలమాల వేసి వారికి నివాళు లర్పించారు. అనంతరం పార్టీ జెండా ఎగరవేసి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల పార్టీ అధ్యక్షులు సింహాచలం జగన్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం వైఫల్యాలను ఎండగడుతూ, గతంలో మన ప్రభుత్వం చేసిన సంక్షేమ పథకాలు అభివృద్ధి పనులను ప్రతి ఇంటికి తెలియజేస్తూ ముఖ్యంగా గుల్లకోట చర్లపల్లి ఎంపీటీసీ పరిధిలో ఉన్న పార్టీ నాయకులు కార్యకర్తలు సమన్వయంతో ఐకమత్యంగా ఉంటూ రిజర్వేషన్ ఏదైనాప్పటికీ అందరం కలిసి భారాస పార్టీ గుల్లకోట చర్లపల్లి ఎంపీటీసీని గెలిపించుకోవాలని, మండల జడ్పిటిసి స్థానాన్ని కైవసం చేసుకునే విధంగా కార్యకర్తలు నాయకులు కంకణబద్ధులై పని చేయాలని, మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ ఆదేశాల మేరకు ప్రతి కార్యకర్త ఒక సైనికుడిలా పనిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎండపల్లి మండల, చర్లపల్లి పార్టీ నాయకులు కార్యకర్తలు పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

# ఆచార్య జయశంకర్ జయంతి వేడుకలు



**చురకలు విలేకరి, జగిత్యాల, ఆగస్టు 6 :** ప్రొ.జయశంకర్ జయంతిని పురస్కరించుకోని బుధవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యాక్రమంలో ముందుగా డీపీవో కార్యాలయ ఏఓ శశికళ ప్రొ. జయశంకర్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం అధికారులు, ఇతర పోలీస్ సిబ్బంది ప్రొ.జయశంకర్ చిత్రపటం వద్ద పూలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో డీసీఆర్బీ, ఎస్బి,సీసీఎస్ ఇన్స్పెక్టర్ లు శ్రీనివాస్, ఆరిఫ్ అలీ ఖాన్, శ్రీనివాస్, ఆర్ఐలు వేణు, సైదులు, ఇతర పోలీసు అధికారులు పోలీస్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# బీజేపీ హర్ ఘర్ తిరంగా




**చురకలు ప్రతినిధి కోరుట్ల, ఆగస్టు 06 :** భారతీయ జనతా పార్టీ జగిత్యాల జిల్లా శాఖ ఆధ్వర్యంలో కోరుట్ల పట్టణంలో "హర్ ఘర్ తిరంగా" జిల్లా కార్యశాల నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు డాక్టర్ రాచకొండ యాదగిరి బాబు, జిల్లా కన్వీనర్ శ్రీనివాస్ ముఖ్య అతిథులుగా పాల్గొని సభను ఉద్దేశించి ప్రసంగించారు.ప్రధాని నరేంద్ర మోదీ ఆలోచనలకు అనుగుణంగా, "ఆజాదీ కా అమృత్ మహోత్సవ్"లో భాగంగా ప్రారంభించబడిన ఈ అభియాన్ యొక్క ప్రధాన ఉద్దేశ్యం ఎ ప్రతి ఇంటిపై త్రివర్ణ పతాకాన్ని ఎగురవేసి జాతీయ భావాలను ప్రజల్లో రగిలించడమే అని వారు వివరించారు. మువ్వన్నెల జెండా ప్రతి ఇంటిపై ఎగిరిపడినప్పుడు ప్రజల్లో దేశభక్తి, ఐక్యత, సమగ్రత బలపడుతుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో కోరుట్ల పట్టణ అధ్యక్షులు బింగి వెంకటేష్, పార్లమెంట్ కో-కన్వీనర్ గుంటుక సదాశివ్, వద్దేపల్లి శ్రీనివాస్, ఎలేటి నరేందర్ రెడ్డి, రాగిల్లా సత్యనారాయణ, ధోనికిల నవీన్, కొమ్ము రాంబాబు, మహిళా మోర్చా అధ్యక్షురాలు భాగ్యలక్ష్మి, నాయకులు సుధా వేణి మహేష్, ఇందూరి తిరుమల వాసు, చిరుమల ధనంజయ్, ఎర్ర రాజేందర్, ఇట్యాల నవీన్, కంఠం ఉదయ్, తాహర్ బాయ్, ఇతర మండలాల అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. అంతకుముందు, తెలంగాణ చిన్నమ్మగా పేరొందిన భారత మాజి విదేశాంగ మంత్రి స్వర్గీయ సుష్మా స్వరాజ్ వర్ధంతిని పురస్కరించుకుని ఆమె చిత్రపటానికి నేతలు నివాళులు అర్పించారు.

# సైబర్ నేరాల పట్ల విద్యార్థులు అవగాహన కల్గి ఉండాలి



**చురకలు విలేకరి, కోరుట్ల, ఆగస్టు 6 :** సైబర్ నేరాల పట్ల విద్యార్థులు అవగాహన కల్గి ఉండాలని డిఎస్పీలు వెంకటరమణ, రాములు అన్నారు. బుధవారం కోరుట్ల పట్టణంలోని పిబి గార్డెన్ లో జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఆదేశాల మేరకు విద్యార్థులకు సైబర్ నేరాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా డిఎస్పీలు వెంకటరమణ, రాములు మాట్లాడుతూ సైబర్ నేరాల పట్ల విద్యార్థులు అవగాహన కల్గి ఉండాలని, ముఖ్యంగా ఓటిపి ఫ్రాడ్స్, ఇన్స్టాగ్రామ్ ఫ్రెండ్ రిక్వెస్ట్ల ద్వారా మోసాలు, బ్యాంకు లోన్ ఫ్రాడ్స్, ఏపికె ఫైల్స్ పట్ల జాగ్రత్తగా ఉండాలని, తమ ఓటిపిలను, పాస్వర్డ్లను ఎవరికి చెప్పవద్దని సూచించారు. ఈ కార్యక్రమంలో కోరుట్ల ఎస్ఐ చిరంజీవి, ఎస్ఐలు కృష్ణ, దినేష్, ట్రస్మా అధ్యక్షుడు ఎంఏ. బారీ, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఈవీఎం గోడౌన్ను పరిశీలించిన జిల్లా కలెక్టర్



**చురకలు ప్రతినిధి, జగి త్యాల, ఆగస్టు 6:** జగిత్యాల జిల్లా కేంద్రంలోని ధరూర్ క్యాంప్లో గల ఈవీఎం గోడౌన్ కేంద్రాన్ని బుధవారం రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ఆదే శాల మేరకు జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ తనిఖీ చేశారు. ఈవిఎం భద్రతకు సంబంధించి ప్రతి నెలా తనిఖీ చేయడం జరుగుతుందని తెలిపారు. కలెక్టర్ వెంట జగిత్యాల ఆర్డీఓ మధుసూదన్, కలెక్టరెట్ ఏ.ఓ. హకీం, ఎలక్షన్ సూపరింటెండెంట్, జగిత్యాల అర్బన్ తహసిల్దార్ రామ్మోహన్ తదితరులు పాల్గొన్నారు.

# బిసిలకు 42 శాతం రిజర్వేషన్లు ఇవ్వాల్సిందే



**చురకలు విలేకరి, మెట్ పల్లి, ఆగస్టు 6:** బిసిలకు 42శాతం రిజర్వేషన్లు ఇవ్వాల్సిందేనని మెట్ పల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కూన గోవర్ధన్ అన్నారు. బిసిలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలని దేశ రాజధాని ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, తెలంగాణ రాష్ట్ర పిసిసి అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ సారధ్యంలో చేపట్టిన పోరు బాట మహాధర్నాలో మెట్ పల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కూన గోవర్ధన్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తమ నాయకుడు రాహుల్ గాంధీ భారత్ జోడో యాత్ర చేసిన సందర్భంగా బడుగు బలహీన వర్గాల ప్రజల స్థితిగతులను స్వయంగా ఆయన గమనించారని, వారికి విద్య , ఉద్యోగ, ఉపాధి అవకాశాలే కాకుండా చట్టసభల్లో సైతం రిజర్వేషన్లు అవసరమని ఆయన భావించారని అందుకే కాంగ్రెస్ పార్టీ తన ఎన్నికల మెనిఫెస్టోలో బిసిలకు రిజర్వేషన్లు అమలు చేస్తామని హామి ఇచ్చామని గుర్తు చేశారు. ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కాంగ్రెస్ పార్టీ బిసిలకు రిజర్వేషన్ అమలు చేసి వారికి రాజ్యాధికారం ఇవ్వాలని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్రంలో కుల గణన చేయించి, నిపుణుల కమిటీ ఏర్పాటు చేసి, వారితో చర్చించి, అసెంబ్లీలో బిసి రిజర్వేషన్ బిల్లు పెట్టి, బిసిలకు రిజర్వేషన్ ఆవశ్యకత పైన చర్చించి , అన్ని పార్టీలు ఏకగ్రీవంగా బి సి రిజర్వేషన్ బిల్లు ఆమోదించి, కేంద్రా నికి పంపించామని , కేంద్రంలో ఉన్న బిజేపి ప్రభుత్వం బిసిల హక్కులను కాల రాసే ప్రయత్నం చేస్తున్నారని ఆయ న ఆరోపించారు. బిసిలకు 42 శాతం రిజ ర్వేషన్లు అమలు చేయాల్సిందేనని, వారికి విద్య ఉద్యోగ ఉపాధి అవకాశాలు లభిం చాలన్నా, వారు చట్ట సభల్లో ప్రాతినిధ్యం వహించాలన్నా రిజర్వేషన్లు అవసరమని ఎంతైనా ఉందని ఆయన స్పష్టం చేశారు.

# తల్లి పాలతో పిల్లలకు రోగ నిరోధక శక్తి పెంపు



**చురకలు విలేకరి, కోరుట్ల, ఆగస్టు 6:** తల్లిపాలతో పిల్లలకు రోగ నిరోధక శక్తి పెరుగుతుందని ప్రసవించిన గంటలోపు బిడ్డకు ముర్రుపాలు అందించాలని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు అన్నారు. తల్లిపాల వారోత్సవాల్లో భాగంగా బుధవారం కోరుట్ల పట్టణ భీమునిదుబ్బ అంగన్వాడి సెంటర్ లో తల్లిపాల వారోత్సవాల్లో భాగంగా ఇద్దరు పిల్లలకు అన్న ప్రాసన చేయించారు. అనంతరం జువ్వాడి కృష్ణారావు మాట్లాడుతూ పిల్లల్లో రోగ నిరోధక శక్తి పెరుగుతుందని ప్రస్తుతం తల్లిదండ్రులు తమ బిడ్డలకు అత్యుత్తమ సంరక్షణను అందించడంలో అనేక సవాలను ఎదుర్కొంటున్నారని, ప్రసవం, ప్రసవానంతర కాలంలో పిల్లల కోసం కొనసాగుతున్న సంరక్షణ కూడా చాలా ముఖ్యమన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తిరుమల గంగాధర్ గౌడ్, ఐసిడిఎస్ సూపర్ వైజర్ అలవాల భారతి, డాక్టర్ శృతిలయ, ఏఎన్ఎం విజయలక్ష్మి, శిరీష, అంగన్ వాడీ టీచర్లు శీలం హిమగిరి, అన్నం లక్ష్మి, పి పద్మ, రెంజర్ల రాజమణి, సిహెచ్ అరుణ, ఏ ప్రేమలతా, సిహెచ్ పుష్పలత, పి. రమాదేవి, వి. అనసూయ, ఆశ వర్కర్లు, అన్నపూర్ణ, శారద, జ్యోతి,తల్లులు పిల్లలు కిశోర బాలికలు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ప్రొ.జయశంకర్ జయంతి



**చురకలు విలేకరి, ధర్మపురి, ఆగస్టు 6:** ధర్మపురి మార్కెట్ కమిటీ కార్యాలయంలో బుధవారం వ్యవసాయ మార్కెట్ కమిటీ ధర్మపురి చైర్ పర్సన్ చిలుముల లావణ్య లక్ష్మణ్ ఆధ్వర్యంలో ఆచార్య ప్రొఫెసర్ జయశంకర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ ఆయనను తెలంగాణ సిద్ధాంతకర్తగా పిలుస్తారని 1962 నుండి ఆందోళనలకు నాయకత్వం వహించి 1969 ఆందోళన తర్వాత ప్రజా ఉద్యమంగా రూపాంతరం చెంది, తెలంగాణ రాష్ట్ర హోదా కోసం జరిగిన తెలంగాణ ఉద్యమంలో వారు చేసిన సేవలను గుర్తు చేసుకున్నారు. తెలంగాణ ఉద్యమ నేతగా రాష్ట్ర ఏర్పాటులో కీలక పాత్ర పోషించి నీళ్లు – నిధులు నియామకాలలో నష్టపోయిందంటూ తన గొంతుక వినిపించరని వీరు తెలంగాణ ఉద్యమానికి తన జీవితాన్ని అంకితం చేసిన ఆ జన్మ బ్రహ్మచారిగా జీవించారని ప్రొఫెసర్ జయశంకర్ సేవలని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ పాలకవర్గ సభ్యులు తోట్ల రాజయ్య, ఎండి రఫీయొద్దీన్, కాశెట్టి రాజేష్, గునిశెట్టి అంజయ్య, దైత శ్రీనివాస్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు సింహరాశి ప్రసాద్, దేవస్థాన ఆలయ ధర్మకర్త బొల్లారపు పోచయ్య, ప్రజా ప్రతినిధులు హమాలీలు, మార్కెట్ కమిటీ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## ఆచార్య జయశంకర్‌కు ఘన నివాళ్లు

**చురకలు విలేకరి, జగిత్యాల, ఆగస్టు 6:** తెలంగాణ సిద్ధాంత కర్త ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ జయంతి సందర్బంగా బుధవారం నాంపల్లి హైదరాబాద్ లోని టిఎన్జీఓ కేంద్ర సంఘం కార్యాలయంలో రాష్ట్ర అధ్యక్షులు మారం జగదీశ్వర్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ముజీబ్ హుస్సేని ల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జయంతి వేడుకలలో జగిత్యాల జిల్లా అధ్యక్షులు మిర్యాల నాగేందర్ రెడ్డి, జిల్లా కార్యదర్శి అమరేందర్ రెడ్డి పాల్గొని తెలంగాణ స్ఫూర్తి ప్రధాత ప్రొఫెసర్ జయశంకర్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు కస్తూరి వెంకటేశ్వర్లు, వివిధ జిల్లాల అధ్యక్ష కార్యదర్శులు, నాయకులు పాల్గొన్నారు.



## గడి బురుజు భూమిని మున్సిపాలిటీ అధీనంలోకి తీసుకోవాలి



**చురకలు విలేకరి, కోరుట్ల, ఆగస్టు6 :** కోరుట్ల పట్టణంలోని చారిత్రక ప్రాధాన్యం కలిగిన గడి బురుజు ప్రాంతంలో ఉన్న 3 ఎకరాలు 21 గుంటల భూమిని మున్సిపాలిటీ అధీనంలోకి తీసుకుని మార్కెట్ లేదా ప్రజలకు ఉపయోగపడే పార్కుగా అభివృద్ధి చేయాలని కోరుతూ బుధవారం నాడు అఖిలపక్షాల ఆధ్వర్యంలో మున్సిపల్ కమిషనర్ గుండా రవీందర్ గౌడ్ కు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వివిధ పార్టీల నాయకులు మాట్లాడుతూ గడి బురుజు భూమి చాళుక్యుల కాలం నాటి నుండి చారిత్రక ప్రాధాన్యం కలిగి ఉందని, అయితే ఇటీవల భూ కబ్జాదారులచే అక్రమంగా ఆక్రమితమవుతుండడంతో ప్రజా ఆస్తిని రక్షించాల్సిన అవసరం ఉందని తెలిపారు. ప్రభుత్వ చట్టం ప్రకారం అక్రమంగా ఉన్నవారిపై చర్యలు తీసుకుని ఆ స్థలాన్ని పట్టణ ప్రజలకు లబ్దిదారులుగా మార్చాలని వారు విజ్ఞప్తి చేశారు.కమిషనర్ వినతిపత్రాన్ని స్వీకరించి, సమస్యపై సానుకూలంగా స్పందించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు చెన్న విశ్వనాథ్, సిపిఐ జిల్లా కమిటీ సభ్యుడు జి.తిరుపతి నాయక్, సిపిఐ (ఎం ఎల్ ) జిల్లా కార్యదర్శి చింత భూమేశ్వర్, బి ఆర్ ఎస్ నాయకుడు భూపల్లి నగేష్, బీజేపీ నాయకుడు ఎర్ర రాజేందర్, సిపిఐ నాయకులు సుతారి రాములు, రాంబాబు, సీపీఎం మహిపాల్ నాయక్, పట్టణ కార్యదర్శి ఎల్లా పోశయ్య, బీజేపీ నాగరాజు పాల్గొన్నారు.

## మున్సిపల్ లో జయశంకర్ జయంతి వేడుకలు



**చురకలు విలేకరి, కోరుట్ల, ఆగస్టు 6:** తెలంగాణ ఉద్యమ చైతన్యస్వరూపులు ఆచార్య కొత్తపల్లి జయశంకర్ జయంతిని కోరుట్ల మున్సిపాలిటీలో ఘనంగా నిర్వహించారు. మున్సిపల్ కమిషనర్ గుండా. రవీందర్ గౌడ్ ఆధ్వర్యంలో మున్సిపల్ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో ఆచార్య జయశంకర్ చిత్రపటానికి పుష్పమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మున్సిపల్ సిబ్బంది, అధికారులు, ప్రజలు నివాళులర్పించారు. తెలంగాణ భావజాలాన్ని ప్రజల మధ్యకు చేకూర్చిన జయశంకర్ సేవలను ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు.

## ప్రొఫెసర్ జయశంకర్‌కు ఘన నివాళ్లు



**చురకలు విలేకరి, జగిత్యాల, ఆగస్టు 6:** జగిత్యాల జిల్లా విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో బుధవారం ప్రొఫెసర్ జయశంకర్ జయంతి సందర్భంగా జిల్లా విద్యుత్ సూపరిండెంట్ ఇంజనీర్ సుదర్శనం నివాళులర్పించారు. ఈ సందర్భంగా తెలంగాణ మలిదశ ఉద్యమంలో జయశంకర్ సేవలను వారి త్యాగాలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో డిఈలు గంగారాం, గోపీకృష్ణ, ఏడిఈలు, జిల్లా విద్యుత్ అధికారులు పాల్గొన్నారు.

# అధికార, ప్రతిపక్షాలు ప్రజలను మోసం చేశాయి

**-దివ్యాంగులను కేవలం ఓటు బ్యాంకుకు వాడుతున్నారు**
**-13న హైదరాబాద్ సభను విజయవంతం చేయాలి**
**-ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ**



**చురకలు విలేకరి, ధర్మపురి, ఆగస్టు 6:** తెలంగాణ రాష్ట్రంలో అధికార కాంగ్రెస్ పార్టీ, ప్రతిపక్ష బిఆర్ఎస్ పార్టీలు వితంతు వికలాంగులు చేయుత పెన్షన్ దారులను కేవలం ఓటు కోసం వాడుకొని 2023 ఎన్నికల్లో ఓట్లు వేయించుకొని మోసం చేశాయని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఆరోపించారు. బుధవారం ధర్మపురి పట్టణంలోని ఎస్ హెచ్ గార్డెన్ లో వికలాంగుల పెన్షన్ 6000 వితంతువుల ఇతర చేయూత పెన్షన్ దారుల పెన్షన్ 4000 పెంపు కోసం సన్నాహక సభ నిర్వహించారు.ఈ సభకు ముఖ్య అతిథిగా హాజరైన మందకృష్ణ మాదిగ మాట్లాడుతూ ఈనెల 13న హైదరాబాదులో వికలాంగులు, వితంతువుల, వృద్ధుల పెన్షన్ పెంపు కోసం జరిగే సభను విజయవంతం చేయాలని ఆయన కోరారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ పనిచేయడం లేదని ప్రజలు ప్రతిపక్షంలో కూర్చోబెడితే కెసిఆర్ ప్రతిపక్ష పాత్ర కూడా సరిగా పోషించడం లేదని, కేసీఆర్ ప్రజల పోరాటం కోసం ఎందుకు బయటకు రావడం లేదని ప్రశ్నించారు. ప్రతిపక్ష బిఆర్ఎస్, బిజెపిలు ప్రజల సమస్యలను పట్టించుకోవడం లేదని వితంతుల,వృద్ధుల వికలాంగుల, పెన్షన్ పెంపు కోసం తాను ముందుండి పోరాడుతున్నారని తెలిపారు. ఈ పోరాటం తన కోసం కాదని నిరుపేదలైన పెన్షన్ దారుల పెన్షన్ పెంపు కోసం పోరాడుతున్నానని తెలిపారు. ప్రభుత్వం సేవ చేయడానికి ఉండాలి తప్ప వారిని పట్టించుకోకుండా ఉండడం సరికాదని అన్నారు. తాను గతంలో వికలాంగుల మరియు వృద్ధుల పెన్షన్ల పెంపు కోసం పోరాడి సాధించానని ఇప్పుడు కూడా వారి పెన్షన్ పెరిగేంతవరకు పోరాడతానని తెలిపారు. ప్రభుత్వం పెన్షన్లు పెంచుతామని ఓట్లు వేయించుకొని 20 నెలలైనా పెన్షన్లు పెంచకుండా తాత్సారం చేస్తుందని ఆరోపించారు. ఏ ప్రభుత్వమైనా ఇచ్చిన హామీలు నెల లేదా రెండు నెలల్లో అమలు చేస్తుందని కానీ రేవంత్ రెడ్డి సర్కార్ 20 నెలలైనా హామీలు నెరవేర్చడం లేదని అన్నారు. నిరుపేదలకు పెన్షన్ చెల్లించడానికి బడ్జెట్ కేటాయించకుండా వారి పెన్షన్లు రుణమాఫీ కోసం కేటాయించారని కేవలం 20 కోట్లు వృద్ధులకు, వితంతువులకు,వికలాంగులకు కేటాయిస్తే వారి పెన్షన్ అందుతుందని వారికి కేటాయించవలసిన 20 వేల కోట్లు రుణమాఫీకి కేటాయించి ధనవంతులకు లాభం చేకూర్చారన్నారు. తాను పూరి గుడిసెల నుండి వచ్చిన వాడినని తనకు పేదల సమస్యలు పూర్తి గా తెలిసినవాడిగా మీ కోసం పోరాటం చేస్తున్నానని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ప్రతిపక్ష నేత కేసీఆర్, ఒకరు గడియల నుండి ఒకరు ధనవంతుల ఇంటి నుండి వచ్చిన వారిని వారికి నిరుపేదల సమస్యలు తెలవన్నారు. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి తాను వృద్ధుల వికలాంగుల పెన్షన్లను పెంచాలని కోరడంతో ప్రజలకు హామీ ఇచ్చి హామీ ఇచ్చిన నాటి నుండే పెన్షన్లు అందజేశారని వారి శిక్షణలో ఉన్న వారి శిష్యులైన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కానీ ప్రతిపక్ష నేత కేసిఆర్ కానీ ఏం నేర్చుకున్నారు అని ప్రశ్నించారు. ప్రజల సమస్యలను పట్టించుకోకుండా ఏం చేస్తున్నారు ఎక్కడ ఉన్నారని అడిగారు. దివ్యాంగులకు న్యాయం జరిగే వరకూ తాను వారి పక్షాన ఉండి పోరాడుతానన్నారు. వికలాంగుల హక్కుల పోరాట సమితి ధర్మపురి నియోజవర్గ ఇంచార్జి గొల్లపెల్లి శ్రీధర్, జాతీయ కమిటి చైర్మన్ సి. గోపాల్రావు,జిల్లా అద్యక్షులు అంకదాసరి శ్రీనివాస్ ఉపాధ్యాక్షులు అస్గర్ మహమ్మద్ ఖాన్, ధర్మపురి మండల అధ్యక్షులు ముత్తునూరి మహేష్, జగిత్యాల జిల్లా ప్రధానకార్యదర్శి బేడింగం రాజు, సినియర్ నాయకులు చొప్పదండి నియోజకవర్గ ఇంచార్జి వెల్మ బాపురెడ్డి ఎంఆర్పిఎస్ నాయకులు చెందొలి శ్రీనివాస్, రాయిల్లా రవి దొనకొండ నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఆసుపత్రిలో మెరుగైన వైద్య సేవలు

**-జిల్లా ఉపవైద్య ఆరోగ్య శాఖ అధికారి డా.శ్రీనివాస్**



**చురకలు విలేకరి, మెట్ పల్లి రూరల్, ఆగస్టు 6:** ప్రభుత్వ ఆసుపత్రిలో మెరుగైన వైద్య సేవలు అందించి సాధారణ ప్రసవాల వల్ల కలిగే లాభాల గురించి గ్రామాల్లో అవగాహన కల్పించాలని జిల్లా ఉపవైద్య ఆరోగ్య శాఖ అధికారి డా.నీలారపు శ్రీనివాస్ సిబ్బందికి సూచించారు.మండలలోని జగ్గసాగర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రన్నీ జిల్లా ఉపవైద్య,ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ నీలారపు శ్రీనివాస్ బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ మేరకు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో లెప్రసీ,టీబి వ్యాధిగ్రస్తులకు కౌన్సిలింగ్ నిర్వహించి,వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమాన్ని పరిశీలించారు. గర్భిణిలతో వారికి అందుతున్న సేవల గురించి అడిగి ప్రభుత్వ ఆసుపత్రిలోనే కాన్పులు చేసుకోవాలని,సాధారణ కాన్పుల వల్ల కలిగే లాభాలపై గ్రామాలలో అవగాహన కలిగించాలని సిబ్బందికి సూచించారు.అనంతరం ఓపి వివరాలు తెలుసుకొని ఆసుపత్రికి వచ్చిన రోగులతో మాట్లాడి అక్కడ అందుతున్న వైద్య సేవల గురించి విచారించి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో అందుతున్న సేవలు జాతీయ ఆరోగ్య కార్యక్రమాల ప్రగతిపై సంతృప్తి వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో మండల వైద్యాధికారి డాక్టర్ ఎల్లాల అంజిత్ రెడ్డి,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి భూమి పూజ.



**చురకలు విలేకరి, రాయికల్, ఆగస్టు 6:** రాయికల్ మండలం ఇటిక్యాల్ గ్రామంలో మాజీ మంత్రి జీవన్ రెడ్డి ఆదేశాల మేరకు ఇందిరమ్మ లబ్ధిదారులు బాలే రజిత ఇంటి నిర్మాణానికి బుధవారం భూమి పూజ చేశారు.గత ప్రభుత్వం పదేళ్ల పరిపాలనలో ఒక్క ఇల్లు కూడా మంజూరు చేయలేదని అధికారం చేపట్టిన కాంగ్రెస్ ప్రభుత్వం నిరుపేదలకు ఇండ్లు మంజూరు చేసిందన్నారు.ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ మండల్ అధ్యక్షులు ఏలేటి జలంధర్ రెడ్డి, నాయకులు కొమ్ముల ఆదిరెడ్డి,శేఖర్,గంగాధర్,బుల్లెట్ రాజారెడ్డి, స్వామి,రాజరం,బాలే లక్ష్మణ్, హనుమాన్లు,ముత్తయ్య,నారాయణ,రాజారెడ్డి, అంతడుపుల లక్ష్మణ్,విష్ణు,ప్రణయ్,గంగారెడ్డి, రాజేందర్, సెక్రెటరీ రాజేష్,కరోబార్ కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఆచార్య జయశంకర్ జయంతి



**చురకలు విలేకరి, మెట్ పల్లి రూరల్, ఆగస్టు 6:** తెలంగాణ రాష్ట్ర సిద్ధాంతకర్త ప్రొఫెసర్ ఆచార్య జయశంకర్ జయంతి వేడుకలను పురస్కరించుకొని బుధవారం మండల పరిషత్ కార్యలయంలో ప్రొఫెసర్ జయశంకర్ చిత్రపటానికి ఎంపిడిఓ మహేశ్వర్ రెడ్డి, సిబ్బంది పూలమాలలు వేసి ఘనంగా నివాలర్పించారు.తెలంగాణ రాష్ట్ర సాధన కోసం తన జీవితాన్ని అంకితం చేశారని ఆయన కృషిని ప్రతిఒక్కరూ స్మరించుకోవాలని వారు కొనియాడారు.

## గ్రామాల్లో పల్లె పల్లెకు కాంగ్రెస్ జెండా కార్యక్రమం



**చురకలు విలేకరి, కొడిమ్యాల, ఆగస్టు 6:** కొడిమ్యాల మండలం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నల్లగొండ, నమిలికొండ, తుర్కాశినగర్ గ్రామాలలో పల్లె పల్లె కు కాంగ్రెస్ జెండా కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామాల్లో కాంగ్రెస్ జెండా ఎగురావేశారు. అనంతరం నాయకులు మాట్లాడుతూ స్థానిక ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించాలని గత 16 నెలలలో కాంగ్రెస్ పార్టీ చేసిన అభివృద్ధి పనులన, సంక్షేమ పథకాలను ప్రజలలోకి తీసుకెళ్లాలని కార్యకర్తలకు, నాయకులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు చిలువేరీ నారాయణ గౌడ్, వ్యవసాయ మార్కెట్ ఉపాధ్యక్షులు గడ్డం జీవన్ రెడ్డి ప్యాక్స్ చైర్మన్ బండ రవీందర్ రెడ్డి గ్రామశాఖ అధ్యక్షులు నర్సయ్య, రాజేందర్, సయ్యద్ అబ్దుల్లా, నాయకులు మ్యాకల మల్లేశం, మహేష్, శోభన్, సయ్యద్ హుస్సేన్,నాగరాజు, గంగుల మల్లేశం, మల్లారెడ్డి, పాశపు కిషన్ రెడ్డి,రాజమల్లు, నవీన్, గోల్కొండ రాజు,నాగార్జున, తోకల శ్రవణ్,రమణ రెడ్డి,విజయ్,మ్యాక శ్రీకాంత్,రామిడి శేఖర్,గంగయ్య,మల్లేశం, తదితరులు పాల్గొన్నారు.

## లీగల్ మెట్రాలజీ ఇన్స్పెక్టర్‌ను కలిసిన లైసెన్స్ హెూల్డర్స్ డీలర్లు

**చురకలు ప్రతినిధి, వరంగల్ ఆగస్టు 06 :** లీగల్ మెట్రోలాజీ శాఖ కొత్తగూడెం భద్రాద్రి జిల్లా నుండి పదోన్నతి పొంది వరంగల్ జిల్లా కు బదిలీపై వచ్చిన జిల్లా ఇన్‌స్పెక్టర్ కె.మనోహర్ ను వరంగల్ జిల్లాలోని ఎలక్ట్రానిక్ రిపేరింగ్ లైసెన్స్ హెూల్డర్లు, డీలర్లు మర్యాదపూర్వకంగా కలిశారు. వరంగల్ జిల్లాకు వచ్చిన సందర్భంగా వారికి పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా ఇన్స్పెక్టర్ కె.మనోహర్ మాట్లాడుతూ తమ పదోన్నతిని సేవా దృక్పథంతో ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించేందుకు వినియోగిస్తానని తెలిపారు.వెయిట్స్ అండ్ మేజర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

## నీరు విడుదల చేసి రైతులను ఆదుకోవాలి

### కలెక్టర్ కు రైతు ఐక్యవేదిక నాయకుల వినతి

**చురకలు ప్రతినిధి, జగిత్యాల, ఆగస్టు 6:** వరద కాలువకు నీరు విడుదల చేసి రైతాంగాన్ని ఆదుకోవాలని జగిత్యాల జిల్లా రైతు ఐక్య వేదిక నాయకులు జగిత్యాల జిల్లా కలెక్టర్ ను కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా రైతు ఐక్యవేదిక రాష్ట్ర నాయకులు పన్నాల తిరుపతిరెడ్డి, జగిత్యాల జిల్లా అధ్యక్షులు నల్ల రమేష్ రెడ్డి మాట్లాడుతూ వరద కాలువ ద్వారా భూములు కోల్పోయి రైతులు, వరద కాలువలో నీరు లేకపోవడంతో ఇప్పుడు సాగుచేసిన పంటలను కూడా నష్టపోయే పరిస్థితి ఏర్పడిందని వెంటనే రాష్ట్ర ప్రభుత్వం చొరవ తీసుకొని వరద కాలువకు నీటిని విడుదల చేసి రైతాంగని ఆదుకోవాలని నాయకులు కోరారు. లేని పక్షంలో ఈనెల 8న కథలాపూర్ మండల కేంద్రంలో రైతు ఐక్యవేదిక ఆధ్వర్యంలో ధర్నాకు చేపడతామని హెచ్చరించారు. జగిత్యాల జిల్లాలోని అన్ని మండలాల రైతాంగం పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రైతు ఐక్యవేదిక జిల్లా అధ్యక్షులు నల్ల రమేష్ రెడ్డి,రాష్ట్ర నాయకులు పన్నాల తిరుపతిరెడ్డి రైతు ఐక్యవేదిక నాయకులు బద్దం మహేందర్ రెడ్డి,పిడుగు ఆనంద రెడ్డి,రిక్కల తిరుపతి రెడ్డి, బందేల మల్లన్న, రిక్కల సంజీవ్,బద్దం మహిపాల్ నాయకులు రైతులు పాల్గొన్నారు.

## మండలాల్లో పీఎస్ఆర్ పర్యటన

**చురకలు విలేకరి, ఎండపల్లి, ఆగస్టు 6:** వెల్గటూర్, ఎండపల్లి మండలాల్లో కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు పొనుగోటి శ్రీనివాసరావు బుధవారం పర్యటించారు. పలు శుభకార్యాలకు హాజరై, అనంతరం పలువురు బాధిత కుటుంబాలను పరామర్శించి ఆర్థిక సహాయం చేశారు. ఎండపల్లి మండల కేంద్రంలో విశ్వ బ్రాహ్మణుల ఆధ్వర్యంలో నిర్వహించిన తెలంగాణ సిద్ధాంతకర్త ప్రొఫెసర్ జయశంకర్ జయంతి వేడుకలకు హాజరై ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కొత్తపేట గ్రామానికి చెందిన పిల్లి లక్ష్మీ నర్సయ్య కూతురు వివాహానికి పీఎస్ఆర్ కు ఆహ్వాన పత్రిక అందజేయగా వివాహానికి రూ. 5000 ఆర్థిక సాయం అందించారు. అనంతరం గుమ్ముల శ్రీనివాస్ కూతురు వివాహానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. అనంతరం వెల్గటూర్ లో జరుగుతున్న శ్రీ అయ్యప్ప స్వామి ఆలయ నిర్మాణాన్ని పరిశీలించి పలు సూచనలు చేశారు.

# పుట్టిన బిడ్డకు రోగనిరోధక శక్తి పెంపొందిటకు ముర్రుపాలు తప్పనిసరి

**జగిత్యాల ఆగస్టు 06 :** పుట్టిన బిడ్డకు రోగనిరోధక శక్తి పెంపొందిటకు తల్లి యొక్క ముర్రుపాల ను గంటలోపు తప్పనిసరి త్రాగించాలి అని ఎమ్మార్వో ఎం డి వాహిఉద్దీన్ అన్నారు.బుధవారం సారంగాపూర్ మండలం కేంద్రం, నేరెళ్ల, బీర్పూర్ సెక్టార్లో మహిళాభివృద్ధి శిశు సంక్షేమ శాఖ ధర్మపురి ప్రాజెక్టు పరిధి లోని సారంగాపూర్ మండలం సూపర్వైజర్ లత బీర్పూర్ మండల్ సూపర్వైజర్ శైలజ నేరెళ్ల సెక్టార్ సూపర్వైజర్ నీలిమ ల ఆధ్వర్యంలో తల్లిపాల వారోత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎమ్మార్వో ఎండి






వాహిఉద్దీన్ , ఎంపీడీవో గంగాధర్ , మెడికల్ ఆఫీసర్ రాధ లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అతిథులు మాట్లాడుతూ పుట్టిన ప్రతి బిడ్డ కు తల్లి పాలు పట్టించాలని ఆ పాలలో ఎన్నో పోషక పదార్థాలు కలిగి ఉండడం వలన బిడ్డ యొక్క వ్యాధి నిరోధక శక్తి మెరుగు పడటంతో పాటు బిడ్డకు మొదటి టీకాగా పనిచేస్తుందని అని తెలిపారు. వ్యాధి నిరోధక శక్తి పెరుగుతుందని కాబట్టి ప్రతి బిడ్డకు డెలివరీ అయిన వెంటనే గంటలోపు ముర్రి పాలు పట్టించాలని ఆరు నెలల వరకు తల్లిపాలు తప్ప ఏ ఇతర పానీయాలు ఇవ్వకూడదు అని అన్నారు. ఆరు నెలల నిండిన తర్వాత అనుబంధ పోషక ఆహారము మొదలు పెట్టాలని రెండు సంవత్సరాల వరకు అనుబంధ ఆహారంతో పాటు తల్లిపాలు కూడా ఇవ్వాలని తల్లులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శులు ప్రేమలత, నాగరాజు, ఏఎన్ఎంస్, ఆశా కార్యకర్తలు , ఏపిఎం ప్రమీల, ఏఎన్ఎం కళావతి అంగన్వాడి టీచర్లు గోదావరి పద్మ, సత్య ,ఐకెపి సి ఏ లు పాల్గొన్నారు.

## రేపు ఉదయం వరద కాలువకు నీటి విడుదల



**జగిత్యాల ప్రతినిధి, ఆగస్టు 06:** సకాలంలో వర్షాలు కురువక వరద కాలువ ఆయకట్టు క్రింది రైతాంగ సాగునీటి ఎద్దడిని దృష్టిలో ఉంచుకొని గురువారం ఉదయం ఇరిగేషన్ అధికారులు వరద కాలువకు నీటి విడుదల చేయనున్నట్లు వేములవాడ ఎమ్మెల్యే,ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.మేడిపల్లి మండలం మీదుగా ప్రవహించే వరద కాలువలో నీటి విడుదల గురించి రైతులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను ప్రభుత్వ విప్, వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ దృష్టికి తీసుకురాగా, వారు తక్షణమే స్పందించారు.బుధవారం విప్ ఆది శ్రీనివాస్ నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తో మాట్లాడి ఈ సమస్యను పరిష్కరించాలని కోరగా మంత్రి సానుకూలంగా స్పందించి గురువారం ఉదయం 10 గంటలకు ఎస్సారెస్పీ (శ్రీరామ్ సాగర్ ప్రాజెక్ట్) నుండి వరద కాలువలోకి నీటి విడుదలకు ఇరిగేషన్ అధికారులను ఆదేశించారు.అధికారులు వరద కాలువలోకి గురువారం ఉదయం నీటి విడుదల చేస్తే సాయంత్రం లోగా ఈ నీరు మేడిపల్లి మండలానికి చేరుకుంటుందని విప్ ఆది శ్రీనివాస్ వెల్లడించారు. వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ తీసుకున్న ప్రత్యేక చొరవ వల్ల వేలాది మంది రైతులు ప్రయోజనం పొందుతారు.

# 9,10న చలో హుజురాబాద్‌కు వందలాదిగా తరలిరండి

**-తహఫ్ఫుజ్ ఖత్మే నబువ్వత్ ఆధ్యాత్మిక సదస్సును విజయవంతం చేయండి**

**-గ్రామీణ ప్రాంత ముస్లింల ఈమాన్ విశ్వాసాన్ని కాపాడే యజ్ఞంలో మీరూ బాగస్వామ్యులు కండి**

**-ముస్లిం సమాజానికి ముఫ్తి ఘియాస్ మొయియుద్దీన్ పిలుపు**

**కరీంనగర్, ఆగస్టు 06:-** ప్రస్తుత పరిస్థితుల్లో ఖాధియాని, షకిలియత్ వంటి మొదలగు వర్గాల నుంచి ముస్లిం సమాజాన్ని మేలుకొలుపి, వారి బారి నుండి ముస్లింలను కాపాడాల్సిన బాధ్యత ప్రతి ఉమ్మతే మహమ్మదీయా (మహమ్మద్ ప్రవక్త సల్లం అనుచరులపై) ఉందని మజ్లీస్ తహఫ్ఫుజ్ ఖత్మే నబువ్వత్ ట్రస్టు కరీంనగర్ ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు ముఫ్తి ఘియాస్ మొహియుద్దీన్ పిలుపునిచ్చారు. బుధవారం నగరంలోని 18వ డివిజన్



షేఖాన్ నగర్ మజీద్ లో నిర్వహించిన "ఇస్ దౌర్ మే ఫిత్నోసే అప్నే ఈమాన్ కో కైసే బచాయే" అనే అంశంపై ఈనెల 9, 10వ తేదీల్లో (శనివారం, ఆదివారం) హుజురాబాద్ జామియా మస్జిద్ లో నిర్వహించబోతున్న ఆధ్యాత్మిక సదస్సును పెద్దఎత్తున విజయవంతం చేయాలని కోరారు. శనివారం సాయంత్రం 5గంటల నుంచి మొదలై ఆదివారం సాయంత్రం 5గంటల వరకు ఈసదస్సు ముగుస్తుందన్నారు. ఈసందర్భంగా ముఫ్తి ఘియాస్ మొహియుద్దీన్ మాట్లాడుతూ మహమ్మద్ ప్రవక్తను చిట్ట చివరి ప్రవక్తగా అంగీకరించకుంటే ముస్లిం కాలేదని, విశ్వాసం ఈమాన్ నుండి బహిష్కృతులు అవుతారని చెప్పారు. ఇజ్రాయిల్, ఆంగ్లేయుల కనుసన్నల్లో భారత దేశంలో ఖాధియానియత్, షకిలీయత్, గోహర్ షాహీ, ఇంజనీర్ అలీ మీర్జా వంటి మోసగాళ్లు సోషల్ మీడియాలో ఇస్లాం ముసుగులో కార్యకలాపాలను కొనసాగిస్తూ, ముస్లింల ముసుగులో, వేషధారణలతో అమాయక ముస్లింలను మోసం చేస్తున్నారని ఆరోపించారు. ముస్లిం యువత ఇస్లాం గురించి పూర్తి స్థాయిలో తెలియకుండా ఖాధియాని, షకిలియత్ వర్గాలు ముస్లిం గురువులు, పండితులని నమ్మి, వారిబారిన పడి, ఇస్లాం, ఈమాన్ నుండి తమంతట తాము బహిష్కృతులు అవుతున్నారని, ఇంత పెద్ద ఘటన ఇది వీరికి తెలియకుండానే జరిగిపోతుందన్నారు. ఖాధియాని, షకిలియత్ వర్గాలను స్వీకరించి, వారు చెప్పిన బాటలో నడుస్తూ జీవితం గడిపి, ఒకవేళ మరణిస్తే కాఫీర్ గానే పరిగణించబడుతారని, ఖయామత్ ప్రళయదినం రోజు లేపబడుతారని స్పష్టం చేశారు. గ్రామీణ ప్రాంతాల్లోని ముస్లింలను చేరదీసి, వారి ఈమాన్ విశ్వసాన్ని కాపాడేందుకు మజ్లీస్ తహఫ్ఫుజ్ ఖత్మే నబువ్వత్ రిలీజియస్ ట్రస్టు నిర్వహిస్తున్న ఈసదస్సులో ప్రతి ఒక్కరూ తమ విధిగా, బాధ్యతతో పాలుపంచుకొని, తోడ్పాటునందించాలని కోరారు. కరీంనగర్ ఉమ్మడి జిల్లాలో అలుపెరుగకుండా గ్రామీణ ప్రాంతాల్లో ముస్లింల, ఈమాన్, విశ్వసాన్ని కాపాడేందుకు కృషి చేస్తున్నామన్నారు. అమాయక గ్రామీణ ముస్లింలను ఇస్లాం నుండి మరలిపోకుండా కాపాడే కార్యక్రమంలో మహమ్మద్ ప్రవక్త అనుచరులుగా మనసా, వాచా, ఖర్మనా పాల్గొని సేవలు అందించాలని పిలుపు నిచ్చారు. ఈసదస్సుకు ఉమ్మడి జిల్లా నుండి గ్రామీణ ప్రాంతాల ముస్లింలు పెద్ద ఎత్తున తరలివచ్చి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో హాఫిజ్ అహ్మద్ హిఫ్జి, కలిమ్ షరీఫ్, రాఫె, తౌహీద్, ముఖరం, అబ్దుల్ మన్నాన్, ముఫ్తి అబూ తలహా, మౌల్వి మహమ్మద్ రఫీ తదితరులు పాల్గొన్నారు.

## క్షేత్రస్థాయిలో బీఎస్పీని

# బలోపేతం చేయాలి



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ (పెద్దపల్లి), ఆగస్టు 06:** బహుజన్ సమాజ్ పార్టీ నాయకులు,కార్యకర్తలు రానున్న స్థానిక ఎన్నికలలో విజయం సాధించడమే లక్ష్యంగా కృషి చేయాలని నియోజకవర్గ అధ్యక్షుడు బొంకురి దుర్గయ్య పిలుపునిచ్చారు.బుధవారం పెద్దపల్లిలోని బీఎస్పీ కార్యాలయంలో జరిగిన నియోజకవర్గ స్థాయి సమీక్షా సమావేశంలో ఆయన ఈ మేరకు దిశానిర్దేశం చేశారు.ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా జిల్లా ఇన్‌ఛార్జి పేగ నరేష్, జిల్లా అధ్యక్షుడు ఇరుకుల్ల రాజనర్సయ్య హాజరై మాట్లాడుతూ బీఎస్పీ ని మరింత బలోపేతం చేయడానికి వెంటనే మండల,సెక్టార్,బూత్ కమిటీలను ఏర్పాటు చేయాలని సూచించారు.నాయకులు,కార్యకర్తలు ఐక్యంగా కృషి చేసి రానున్న స్థానిక ఎన్నికల్లో పార్టీని గెలిపించాలని కోరారు.కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తీసుకుంటున్న ప్రజా వ్యతిరేక నిర్ణయాలను,ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో విఫలమవుతున్న తీరును ప్రజలకు వివరించాలని నేతలు కోరారు.అలాగే, బీసీ ప్రజలను మోసం చేయడానికి ఇతర పార్టీలు పడుతున్న కుట్రలను కూడా ప్రజలకు తెలియజేయాలని పిలుపునిచ్చారు.కాంగ్రెస్ ప్రభుత్వానికి నిజంగా చిత్తశుద్ధి ఉంటే,వెంటనే బీసీ జనాభా లెక్కల ప్రకారం రిజర్వేషన్లు అమలు చేసి,వాటిని రాజ్యాంగంలోని 9వ షెడ్యూల్‌లో చేర్చాలని వారు డిమాండ్ చేశారు.ఈ సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి కాంపెల్లి బాబు, జిల్లా సీనియర్ నాయకులు గొట్టే రాజు, పొగుల ఆనంద్, పెద్దపల్లి నియోజకవర్గ ఇన్‌ఛార్జి సిపెల్లి కొమురయ్య, రామగుండం ఇన్‌ఛార్జి జింక ఉదయ్, కోశాధికారి మల్లరపు రవికుమార్, పెద్దపల్లి పట్టణ అధ్యక్షురాలు రామిల్ల శారదా, బీవీపీ జిల్లా కమిటీ సభ్యులు మచ్చ రాహుల్, మచ్చ రవితేజ తదితరులు పాల్గొన్నారు.

## కమాన్ పూర్ మండలంలో

# జయశంకర్ జయంతి వేడుకలు

**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ ఆగస్టు 6.** కమాన్ పూర్ మండలంలో ప్రొఫెసర్ జయశంకర్ జయంతి వేడుకలు బుధవారం ఘనంగా నిర్వహిం చారు. కమాన్ పూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయంలో చైర్మన్ వైనాల రాజు ఆధ్వర్యంలో జయశంకర్ జయంతి వేడుకలు నిర్వహించారు. అలాగే మండల కేంద్రంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు సయ్యద్ అన్వర్ ఆధ్వర్యంలో ఏంటి వేడుకలను



నిర్వహించారు. టిఆర్ఎస్ ఆధ్వర్యంలో జయశంకర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ కోసం పోరాటం చేసిన వ్యక్తి అని ఆయన పోరాటంతోనే నేడు తెలంగాణ సిద్ధించిందని అన్నారు. వేర్వేరుగా జరిగిన ఈ కార్యక్రమంలో చైర్మన్ ఈనగంటి భాస్కరరావు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తోట్ల తిరుపతి యాదవ్ మాజీ జెడ్పిటిసి గంట వెంకటరమణారెడ్డి, జూలపల్లి మాజీ సర్పంచ్ గొల్లపల్లి శంకర్ గౌడ్, పిన్ రెడ్డి కిషన్ రెడ్డి,లల్లు నల్లెల్లి శంకర్, పిల్లి శేఖర్, తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడీ కేంద్రాల్లో తల్లిపాలపై అవగాహన

**చురకలు విలేఖరి వీణవంక ఆగస్టు 06:** కరీంనగర్ జిల్లా వీణవంక మండల పరిధిలోని వల్బాపూర్ గ్రామంలో బుధవారం అంగన్వాడి సెంటర్లో తల్లిపాల వారోత్సవాల భాగంగా అంగన్వాడి పిల్లలకు అన్న అన్నప్రాసాన్నం చేయించారు. గర్భిణీ స్త్రీలకు తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. గర్భిణీ స్త్రీలు బాలింతలు తల్లులు అంగన్వాడి సెంటర్లో భోజనం చేసి ఆరోగ్యంగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్లు,ఆశా వర్కర్లు, గర్భిణీ స్త్రీలు పిల్లలు పాల్గొన్నారు.